**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

జ్వాలప్రసాదర్యు, పండిత

సూర్యకిరణచికిత్స

బెజవాడ, 1896

Record no. 138

Jvalaprasādajha, Paṇḍita

Sūryakiraṇacikitsa

Bejavāḍa, 1896

Record no. 138

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

# Bibliographic Record Target

జ్వలప్రసాదఝు, పండిత
సూర్యకిరణచికిత్స / గ్రంథకర్త పండిత జ్వలప్రసాదఝు, అనువాదము డా. పుచ్చా వెంకట్రామయ్య. - బెజవాడ : ఆంధ్రగ్రంథాలయప్రెస్, 1896.
(2), 72 p. ;15 cm.
Record no. 138

Jvalaprasādajha, Paṇḍita
Sūryakiraṇacikitsa / granthakarta Paṇḍita Jvalaprasādajha, anuvādamu Ḍā. Puccā Veṅkaṭrāmayya. - Bejavāḍa : Āṃdhragranthālayapres, 1896.
(2), 72 p. ;15 cm.
Record no. 138

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB    Date filming began:

65439

సూర్యకిరణ-చికిత్స

# సూర్యకిరణచికిత్స



ELURU (W. G. DT.) A. P.
దోగుపర్తి స్వామి గుప్త సిద్ధాంతి
ఏలూరు (ప॥ గో॥ జిల్లా) ఆంధ్ర ప్రదేశ్.

నెం 1473
పేరు సూర్యకిరణచికిత్స

శ్రీ నాగానందాశ్రమము వః
రావూరిపేట - పేటపాలెం

అనువాదము

డా. పుచ్చా వెంకటరామయ్య

స్వామ్యములు
గ్రంథకర్తవి

65439
38237

ముద్రణ
ఆంధ్రగ్రంథాలయప్రెస్, బెజవాడ

మూడవకూర్పు వేయిప్రతులు
వెల 6 అణాలు

# సూర్యకిరణచికిత్స

65439
38237

గ్రంథకర్త:

పండిత జ్వాలప్రసాదఝు

Doguparthi Swami Gupta Siddhanti
ELURU (W. G. DT.) A.P.
దోగుపర్తి స్వామి గుప్త సిద్ధాంతి
ఏలూరు (ప॥ గో॥ జిల్లా) ఆంధ్ర ప్రదేశ.

అనువాదము:

డా. పుచ్చా వెంకట్రామయ్య

ఓం.

సర్వచరాచర జంతుసంతాన వికాసమునకును కారణభూతమగు దివాకరుని తేజస్సు, యే జగత్పిత యొక్క తేజస్సముద్రము నందొక బిందువైనను గాదో, ద్వాదశార్కులును, ప్రళయార్కులును, అంధతమస్సును యే చిన్మయుని లీలావిశేషములో అట్టి నామరూప రహితునకు అయ్యసామ్ము అయ్యకొసంగినట్లీ యనువాదమును, అనుబంధమును భక్తితో సమర్పింతును.

65439 / 38237

గ్రంథకర్త.

శ్లో॥ యత్కరోషి యదశ్నాసి
యజ్జుహోసి దదాసి యత్
యత్తపస్యసి కౌంతేయ
తత్కురుష్వ మదర్పణం

(భగవద్గీత)

# PREFACE

HAVING become a Theosophist, or rather a Fellow of the Theosophical Society in 1880, I was in search of something by which I could be of use to the Humanity at large, when our dear and respected brother Col. Olcott met me at Meerut. He suggested that I would be a good mesmerist and he advised me to learn the science of mesmerism as a curative agent. Acting on the advice, I became a tolerably fair magnetiser. This practice developed in me a general love for humanity and for the treatment of diseases. But I found that I could not well attend to all my patients who kept on increasing. I then took aid from Homœpathy. But after all I found out that both these systems of treatment are not such as to prevail at the long run over all other systems of treatment and I was in search of some such treatment that would be a real benefit to humanity. At last I came to have Babbit's Health Manual and therein I found the principles of Chromopathy recorded. After practising this Science for the last 11 years, I am now in a position to state that this treatment is to supersede all other treatments. It is at once the cheapest, the mildest and the most effective of all the treatments of diseases now in vogue. It is especially suited to the natives of India who are spiritually inclined, and I hope every lover of humanity will try to spread its principles among the general public.

*Om Tat Sat*

JWALA PRASADA, F. T. S.,

*12th January 1896* — *Munsiff of Benares*

# సూర్యకిరణచికిత్స

65439
38217

## ౧ నిదానము

సూర్యకిరణచికిత్సనుబట్టి మానవ దేహమునందలి యొకానొక వర్ణముయొక్క లోపమే వ్యాధికి కారణము. వ్యాధి యెన్నిరూపములతో నున్నను కారణము మాత్రము యిదియే. కాని వర్ణము దైశికావయవములందు కావలసి యుండుటయే నానావిధ వ్యాధులకు కారణము.

రక్తము, నీలమును ముఖ్య వర్ణములు. పసుపు వర్ణము రెంటికిని మధ్యస్తము. ఇవియే యింద్రధనస్సునందును ప్రధానవర్ణములు. కావున వ్యాధి నివారణకొరకు దేహమునందు లోపించిన వర్ణమేదో యేరంగు భర్తీచేయువలయునో కనుగొనవలయును. ఒకనికి దేహమునందు యెరుపు వర్ణము లోపించిన యెడల నతడు మందమతిగాను, బద్ధకస్తుడుగాను, నిద్రమత్తుగాను నుండును. అతనికి ఆకలితేమియు, మలబద్ధమును నుండవచ్చును. ఒకనికి దేహమునందు నీలివర్ణము లోపించిన యెడల ఆతడు కోపధారిగాను, చలాకిగానుండును, జ్వరము తగుల వచ్చును, విరేచనములు వెళ్ళవచ్చును.

దేహమునందలి లోపించిన రంగేదో కనుగొను విధము శేషించియున్నది- నాయనుభవములో నీవిషయము నాలిగింటి రంగులవలన నిర్ధారణ చేయవచ్చును.

1 కనుగుడ్లరంగు.
2 వ్రేలిగోళ్ళరంగు.
3 మూత్రపురంగు.
4 పురీషమురంగు.

నా అభిప్రాయమిది:—ఒకనికి యెరుపువర్ణము లోపించినది. వాని కన్నులు నీలముగా నుండును. వానిగోళ్ళు నీలముగా నుండును - మూత్రము తెల్లగాగాని, నీలముగాగాని యుండును- పురీషము తెల్లగాగాని, నీలముగాగాని యుండును. ఒకనికి నీలివర్ణము లోపించినది- వానికన్నులు యెర్రగా నుండును. వానిగోళ్ళు యెర్రగా గాని, అతియెరుపుగా గాని, యుండును. మూత్రము దోరపసుపుగాగాని, యెరుపుగా గాని యుండును.

కాని కొందఱకు కొద్దిగాను, మఱికొందరికి యెక్కువగాను, రక్తనీలివర్ణములు కావలసియుండుట మరువరాదు-ఎంత యెక్కువగా వర్ణము లోపించిన నంత



తఱచుగా మోతాదుల నీయవలెను. కలరా, పిచ్చికుక్క కాటువంటి వ్యాధులందు యెఱుపువర్ణము ఒక్కతూరిగా యెక్కువగును. అప్పుడు మోతాదులను త్వరత్వరగా నిర్ణయింప వలయును.

గజ్జి, పుండ్లు, కండ్లకలక, తలనొప్పి, పక్షవాతము, వంటి వ్యాధులందు ఒకవర్ణము ఒకేస్థలమునందాక్రమించినట్లు కాన్పించునుగాని, నిజమునకు దేహమంతయునిండి పైశికో దేశికమును కలిగించుటచేతనే మనకు దెలియును. అట్టి వానియందు రంగు లోనికిని పైకని రెండువిధముల ప్రయోగించుట సర్వదా శ్రేయస్కరము.

నేత్రముల రంగును కనుగొని నిదానముచేయువారు కొన్ని విషయములలో భ్రమపడుదురు. నేత్రములు యెర్రగానుండియు, దేహమునందు యెరుపు లోపింపవచ్చును. ఇది దుర్బలులై ఆలోచనపరులైన వారియందు గాననగును. మేధస్సు అధికముగా పనిచేయునదిగాన నితరభాగములకంటె వేడిగా నుండును. కాని తక్కినవానినిగూడా పరీక్షించుటచే భ్రమలేక లోపించిన వర్ణము కనుగొననగును.

శిశువులకును, శీతలదేశవాసులకును నీలివర్ణము కన్నులలో నధికముగా నుండును. ఇట్టివిషయము

లందుసహా తక్కిన మూటిని పరీక్షచేసిన అనుమానము తీరును. చేతివేళ్ళు, గోళ్ళవిషయములో నొక విషయము చెప్పవలసియున్నది. అందొకప్పుడు నిలువుగీతలు సన్నగాను మందముగానునుండును. ఈగీరలు దేహమునందలి నీలివర్ణమును వాతమును సూచించును. కొద్ది అనుభవము వ్యాధి వయస్సును సయితము తెలియజేయును. సాధారణముగా నన్ని విషయములలో తప్పకుండా వ్యాధికాలమును నిశ్చయింపగలిగినాను.

## ౨ రంగులతో చికిత్స చేయువిధము

ఈ మార్గమున చికిత్సచేయుటకు డాక్టరు బాబిట్ వివిధమయిన రంగుల అద్దములను చెప్పెను. కాని యీ వైద్య మవలంబింపదలచినవారి కందరకున్నూ అవి యన్నియు సాధ్యము కావు గనుక యిండియా యందు సాధారణముగా నెల్లయెడలను దొరకు వానితో నాస్వంతమార్గమును కనిపెట్టితిని. అది రెండువిధములు :

1 అన్నివిధముల సీసాలను సంపాదించుట.

2 అన్నివిధముల రంగుల అద్దములను సంపాదించుట.

## మొదటి విధము

సీసాలను తిన్నగా కడుగుము. అవి శుభ్రముగాను స్వచ్ఛముగాను అయినతరువాత వర్షోదకముగాని, పరిశుద్ధమగు బావినీటినిగాని వానినిండనుంచి బిరడ వయిచి 3 ఘంటలకు తక్కువగాకుండా తీక్షణమగు యెండయందుంచవలెను. అంత కెక్కువకాలముంచినయెడల నష్టములేకపోగా మీదుమిక్కిలి ఆసీసాలు గుణమును మరింత యెక్కువ స్వీకరించును. అప్పుడు ఆనీరు ఏయితరమందుగాని ఓషధిగాని చేయజాలని గుణము నీయగల ఔషధముగా మారును. ఇట్లు తయారు అయిననీటిని రంగునీరని పిలువవచ్చును.

ఈసీసాలను స్వచ్ఛముగా నుండునట్లు తోముచుండవలెను. ఈసీసాల స్వచ్ఛతయే నీటియందలి ప్రధాన మిశ్రమము. ఈ చిన్న విషయమయి శ్రద్ధలేని యెడల ఫలితములు తృప్తికరములుగావు. ఈరంగు నీరు, లోపలికిని, బయటికిని వినియోగింపవచ్చును. లోపలికి ఔన్సు (2½ తులం) సాధారణమయిన మోతాదు. అవుసరమును కనిపెట్టి వాడవలయును. కాని కాలికవ్యాధులందు 2 రంగులకును అకస్మాత్తు అయిన ఒరపిడి సంభవింపకుండుటకయి చికిత్స

నెమ్మదిగా జరుపుట మరువరాదు. పయికి రాయుటకు యింతయని నిర్ణయింప నగత్యములేదు. అట్లే ఒక పుండు కడగవలయునెడల కావలసినంత రంగుసీటిని వాడవచ్చును. భయములేదు.

కొన్ని రోజులు వరుసగా ఎండ యుండదు. ల్యాంపు దీపం పనికిరాదు. అట్టితరి పాలపంచదార మాత్రలను సంపాదించి ఆయారంగు సీసాలలోనుంచి ఒక పక్షము ఎండలోనుంచిన మబ్బుగానున్న రోజులలో నుపయోగించును. ప్రతియొక్క మాత్రికును రంగు తగులునట్లు జాగ్రత్త చేయవలెను.

ఒకమాసమువరకు సీసాలలోనుంచిన నూనెలు సయితము ఉపయోగకరములే యగును. నీలి, ఆకుపచ్చ సీసాలలో నువ్వులనూనె, కొబ్బరినూనె యీవిధముగా తయారుచేసి శిరఃపుష్టమున చమిరిన స్వప్నస్ఖలనమును, అసహజ సంగమేచ్ఛను, శుక్లనష్టమును శుక్లముయొక్క పలుచదనమును పోగొట్టుటలో గుణకారి. అది తామరను తీటను పోగొట్టును.

## రెండవ విధము

అద్దపురేకులను రాత్రియు పగలును వాడవచ్చును. పగలు అన్ని కిటికీలుమూసి ఒక కిటికీలోనుంచి వెలుతురురాగా దానికి రంగుఅద్దము అడ్డముపెట్టి ఆ రంగుగల వెలుతురులో రోగిని పరుండపెట్టవచ్చును. ఇది సర్వాంగకాంతిస్నానమునకు ఉపకరించును. ఇది దైశికముగా వెలుతురు కావలసినయెడల ఎండలో కూర్చుండి ఆప్రదేశమునకు అడ్డముగా అద్దపురేకు అడ్డము పెట్టవలెను. లేనియడల సరియయిన వెలుగువచ్చు నీడను కూర్చుండి అయినను గదిలోనికి వెలుతురువచ్చునట్లున్నూ దైశికముగా రంగు కాంతివచ్చునట్లున్నూ కూర్చుండ వలెను. రాత్రులయందు లాంతరులు ఉపయోగకరములు. ఒక్కొక్క రంగు అద్దమును లాంతరు వెలుతురునకు అడ్డముగా నుంచి ఆరంగు వెలుతురులో పరుండిన రోగములు నయమగును.



## 3 నీలివర్ణము

నీలివర్ణమే ప్రకృతియందలి ముఖ్యవర్ణము. నేను నీలివర్ణము ప్రాణమనియు రక్తవర్ణము మృత్యువనియు చదివితిని. అదియట్లేయగును. నీలివర్ణము క్రిందనే ప్రకృతి జీవించి వృద్ధిపొందుచున్నది. మన చుట్టునూ పయినను నుండు ఆకసము నీలివర్ణము. కనుకనే మనము జీవించి తేజోవంతులముగా నున్నాము. నీలివర్ణము చల్లదనమును, శాంతిని,

విద్యుత్తును, దృఢతను కలిగించువర్ణము. దైశికముగా గాని సర్వాంగముగాగాని, దేహమునందు ఉష్ణము ఉండునప్పుడు యిదివిని యోగించును. అది ఒకప్పుడు అత్యద్భుతముగా గారడివలె పనిజేయును. మీరత్ (Meerut) నం దొక పిచ్చిరోగికి నిమిషకాలమున నీలికాంతి నామెముఖముపై ప్రయోగించుటచే వ్యాధికుదిరినది. ఈ రంగనేక జంతువుల వ్యాధుల నయముజేయును. కుక్కప్రాణమున కిది యెక్కువ అవుసరము. వేసగియందీ నీలివర్ణోదకము యిచ్చిన కుక్కలు పిచ్చివగునను భయము పోవును. నావద్ద పూర్వమొక డజను కుక్కలుండెను. వానికి నీలవర్ణోదకమునిచ్చుటచే వేసగి వాటినేమియు చేయదయ్యెను. అవి బలిసి స్వేచ్ఛగా, నుచ్ఛ్వాస నిశ్వాసములను విడచుచుండెను. కుక్కకాటుకు నీలివర్ణము మిక్కిలి ప్రయోజనకరము.

అట్టివారికి ముగ్గురికి పిచ్చిని నిశ్చయముగా కుదుర్చ గలిగినాను. అందొకటి శిశువును, వెర్రికుక్కయు; యిద్దరు పెద్దలును, యింటిలో పనిచేసుకొనుచుండగా వెఱ్ఱినక్కలు కరుచుటచేతను పిచ్చి ఎక్కిన బాపతు. నేను యిది ప్రారంభమందే చికిత్సజేసితిని. వారికి జ్వరముగానుండి ఆకలిలేకుండెను. వెలుతురు జూడ



జాలరయిరి. కడుపులో మంటయు విదాహమును నుండెను. వారంరోజులలోనే నిమ్మళించినది. అందొకడు మూడుదినములు నీలివర్ణోదకము డ్రాగి నిమ్మళించినట్లు తలచి మానివేసినాడు. వాని దేహము నందుండిన విషమంతయు బహిర్గతమయి యుండలేదు. వ్యాధి తిరిగి యింకొక పక్షములో కలిగెను. పుండు మరల ఆకుపసరువర్ణమునకు దిగెను. జ్వరము వచ్చెను. తిరిగి ప్రారంభించి వారము చికిత్సనంది స్వస్థపడెను.

నేనెట్లు చికిత్సచేసితినో మాపాఠకులకు జెప్పుదును. వారికి బహిరంతశ్చికిత్సలను జేసితిని. పైకి నీలికాంతిని ప్రయోగించితిని. దినమునకు 2, 3 గంటలు నీలివర్ణోదకముతో పుండును కడిగి, ఆనీటితడిపట్టీ వేసితిని. లోపలికి 3 గంటలకొక మోతాదు 1ఔన్సు చొ॥ 3 దినములవరకును, తగ్గిన తరువాత దినమునకు 3 తూరులు చొ॥ మూడుదినములును, తరువాత దినమునకొక మోతాదు పరుండబోవునపుడు మూడు దినములున్నూ యిచ్చితిని.

దయామయులగు ప్రభుత్వమువారు పిచ్చిజంతువుల కాటుకు నీలివర్ణమెంత ప్రయోజనకారియో పరీక్ష చేయించిన బాగుండును. అదియే పిచ్చికుక్కలకును,

పిచ్చివికానున్న కుక్కలకును ప్రయోగించుట యుచితము. ఇట్లొక పిచ్చికుక్కను నీలివర్ణోదకము స్వస్థపఱచిన కుక్కకాటుచే పిచ్చియెక్కిన మనిషికి తప్పక నయమగును. అప్పుడు వైద్యవిశారదులీ నీలివర్ణమెంత ప్రయోజనకారియో జెప్పగలరు. నాకు శరీరవిచ్ఛేదక శాస్త్రము తెలియదు. మందువైద్యుడనుగాను. అందువలన వైద్యవిశారదులను మెప్పింపఁజాలను. కుక్కకాటులందు వేడి యెక్కువయగుననియు, ఆ వేడి నీలివర్ణోదకము, నీలివర్ణకాంతుల వలన కుదురుననియు మాత్రము చెప్పగలను. నా పరీక్షయందును, సిద్ధాంతములందును నేను జయమే గాంచుచుంటిని. కుక్కవిషయమై యింకొక సమాచారము: నా కుక్క ఒకటి విషముతినెను. విషము మిక్కిలి బలము గలదగుటచే గాఁబోలును కుక్క పది నిమిషములలో మొద్దువారి బోయెను. కాలు కదల్పలేదు. మొఱగదు. శ్వాసదీర్ఘముగా నుండెను. నానీలి సీసా జ్ఞాపకమునకు వచ్చెను. దానికొరకై పంపితిని. చివరగడియలో దానినెందుకు బాధపెట్టుటయని కొందఱనిరి. నాకునట్లే తోచెను. కానీ చూతమని ఒక్కొక బొట్టు పోయగా ఒక తులమునీరు గొంతు దిగునప్పటికి శ్వాసలు తిన్నగా రాసాగెను. 5 నిమి



షములలో కనులుమూసి తెఱచు చుండెను. అరగంటలో నడువగలిగెను. ఆరోగ్యము గలుఁగుట గాంచి పాలను సీసాలోపోసి యెండలోనుంచి యొసంగితిని. ఏ వైద్యవిశారదుఁడును గనిపెట్టనివిషయమగుటచే పిచ్చిని గుఱించి యింతగా వ్రాసితిని. ఈ నీలివర్ణమే కలరాను సయితము కుదుర్చును. నా అనుభవము స్వల్పము. ఒకరికే నయముచేసితిని. నాకు భయము వేసినదిగాని ప్రథమమందు నీలివర్ణమును, మృత్యువాసన్నమైనదని తోచినపుడు రక్తవర్ణముగాని పీతవర్ణముగాని కలరాను కుదుర్చునని నిశ్చయముగా నమ్ముదును.

నా అభిప్రాయమిది: కలరాయందు కానవగు లక్షణములన్నియు నీలివర్ణముచే నయమగుచుండగా అన్నియు కలసినమాత్రమేల నీలివర్ణముచే కుదరవు. నేను దాహమును వాంతులను, విరేచనములను నీలివర్ణోదకముచే కుదిర్చితిని. దేహము బిగిసికొని పోవుట సయితము నీలికాంతిచే స్వస్థపడినది. నీలివర్ణోదకము మూత్రమును జారీచేయును. కనుక కలరావంటి యీ లక్షణములన్నియు కలసిన వ్యాధికి మాత్రమేల నీలివర్ణము గుణకారికాదు. అగుట న్యాయమేగదా! ప్రమాదకరమైన లక్షణ

ములు 2-3 గంటలలోనే తగ్గి 5,6 గంటలలోనే రోగికి నీలివర్ణోదకముచే స్వస్థత కలుగును.

ఈ కలరా యెట్టివ్యాధి? ఏ కారణముననో దేహమునందలి యుష్ణ మొక్కఁతూరిగా విజృంభించును. ఈ యెరుపువర్ణము [ఉష్ణము] ప్రాణావయవముల కంట వ్యాపించి ప్రాణాపానముల కలియికచోటగు నాభికంట వ్యాపించి యొకదాని నొకటినుండి విడివడ జేయును. అప్పుడు స్వేచ్ఛగా ప్రాణవాయువు పైకని అపానవాయువు క్రిందకని ప్రచండ వేగముతో దిగిపోవ బ్రయత్నించును. అప్పుడు క్రమముగా వాంతులు విరేచనములు గలుగును. నాడి పడిపోవును.

నాభివద్ద నీలివర్ణోదకపు పొత్తినుంచిన యీ వ్యాధి లక్షణములన్నియు తగ్గిపోవును. దేహమునందుష్ణమధికముగా గల పడుచువారు యీ వ్యాధికి లోనగుదురు. తలయూచు ముదుసలు లీ వ్యాధిచే బాధితులు గాకుండుటయు నీవు చూతువు. వాత [నీలివర్ణము] తత్త్వముగల వారి కీ వ్యాధి రాదు. అందును వాతాధిక్యమున్నపు డసలేరాదు. కలరా కొక దేశీయవైద్యుఁడు చన్నీటిస్నానము రోగము నాపుటకును, నయముచేయుటకును నిర్ణయించినాడు.



దినమునకు 3-4 తూఁపులట్లు చేయుటచే కలరారోజులలో ననేకుల కీ వ్యాధి రాకుండ నాపఁగలిగినాఁడు. కలరా తగిలిన వేగమే నదిలో దిగునెడల కలరా మరణము గలిగింపదని అతడభిప్రాయపడెను.

నానీలివర్ణోదకముసహా కలరాను ఆపఁగలదు. పరుండబోవునప్పుడు త్రాగుటకు సమయము. అందువలన దేహమునందలి యుష్ణము తగ్గి చల్లబడును. కలరా కాలమందు దారుణపదార్థ వర్జనమును, చలవపదార్థ సేవనమును మంచిది. వ్యాధిప్రారంభమున యుష్ణపదార్థములతో చికిత్స ప్రారంభించుట నిశ్చయముగా ప్రమాదకరమైనది. అట్టిఓషధులు చివరస్థితియందుపయోగకరములు. (ఓషధు లేస్థితియందును ప్రమాదమైనవే. ప్రాకృత చికిత్సాపద్ధతులన్నియు దెలియమిచే యట్లు వ్రాసియుండును. సంపాదకుఁడు) ప్రకృతియే సహాయముచేసి వ్యాధిని వారణఁజేయును. దేహమునకు బలము కలిగి దానితో వ్యాధిలక్షణములు వృద్ధిపొందునేని నీలివర్ణోదకము ప్రయోజనకారి. ఇట్లు నీలి, రక్తవర్ణముల కాలమెఱిఁగి ప్రయోగించుటచే వ్యాధి నివారణమగును.

నేనొక సంగతి వివరింపవలసియున్నది. కొన్ని జాతుల కీ వ్యాధి త్వరగా నంటును. ఆంగ్లేయులు శీతలదేశ

వాసులుగాన దారుణ పదార్థపానీయముల సేవింతురు. అందువలన నీయుష్ణదేశమగు భారతభూమియందు యీవ్యాధి వచ్చుటతోనే వారికీడగులును. వారువిడువక వారి దారుణపదార్థ సేవనము జేయుచు రాగా దేశస్థులకంటె త్వరగా వారికి వ్యాధిప్రచారమగుచుండును. అట్టితరి వారు మద్యమాంసముల వర్జించి శాకాహారమును సేవించుట శ్రేయస్కరము. హిందూ దేశస్థుల కిచ్చినదానికి నాలుగింతలుప్రయోగించినగాని వారికీ రంగుల వైద్యము గుణకారి గాదు.

అతిసారమువిషయమై విచారింతము. నీలివర్ణోదకమిందులకు గుణతమమైన ఔషధము. నేను వందలాది రోగులను స్వస్థపరచగలిగినాను. అది 2 దినములలో రోగమునుఁగుదుర్చును. అతిప్రమాదకరమైన స్థితియందుసహా నమ్మకముగా కుదర్చగలిగినాను. అతిసారమువలన చావవలసినదిలేదు. 11సం॥ల కుర్రవాఁడొకడు దినమునకు 250 మారులు విరేచనమునకు వెళ్ళెడివాఁడట. అనేక వైద్యౌషధములనొసంగి యొక అశ్వినీ కిశోరుఁడు (సర్జను), కించిత్తైనను మార్పు గలిగింపడయ్యె. నేను విరేచనముల సంఖ్య నొకదినములో సగమునకు తగ్గింపఁ



గలిగినాను. నాలుగునాళ్ళలో యిరువైయైదింటికి దిగిపోయెను. ఇంకొక నాలుగుదినములలో సామాన్యస్థితికివచ్చెను. తరువాత ఊదానీటి నొసంగి దినద్వయములో గుదిర్చితిని. వెక్కులు వచ్చినప్పుడు సయితము నీలివర్ణోదకము ప్రయోజనకారియే.

ఐరోపియనులలో నిది ప్రమాదకరమైన వ్యాధిగా పరిగణింపఁబడినను మనలో ప్రమాదకరమైనది కానే కాదు. మన నంటుకొనినంత త్వరగా యీవ్యాధి వారి నంటుకొనదు. శీతలదేశవాసు లగుటచేతను దారుణాహార, పానీయముల సేవించుటచేతను, ప్రేవులలో మనకంటె వారికెక్కువ బాధగలుగును. గోధుమలు, పప్పుదినుసులను, మాంసములను వర్జింపవలెను. పాలు, సగ్గుబియ్యము, అరోటుదుంప, అన్నము, సేవింపదగినవి. మంచుగడ్డగరగిన నీరొకానొకప్పుడెదురుదిరిగి దారుణమును జేయవచ్చును. గాని శీతలోదకము స్వస్థపఱుప సహాయపడును. పాలు నీలివర్ణపు కుప్పెలో 10 నిమిషములు యెండలోనుంచి సేవించిన ఆహారముగాను, మందుగాను పనిచేయును.

నీలివర్ణము ప్రాణమిచ్చునదనుట అతిశయోక్తి గాదు. బొంబాయిలోను తత్ప్రాంతములోను

బొబ్బలరోగపు వాతనుండి యనేకుల ప్రాణములను నీలివర్ణోదకము రక్షింపఁగలిగినది. బొబ్బల రోగము యొక్క చికిత్స యిట్లుండును. దేహముమీద జ్వర మున్నంతకాలము నీలివర్ణారోపితోదకము అరగంట కొక ఔన్సు చొప్పున యీయవలయును. జ్వరపు గడ్డకొక లాంతరుద్వారా కేంద్రీకరించిన నీలివర్ణ కాంతి ప్రయోగముచేసిన బాధ యుపశమించి, వాపుతగ్గును. గడ్డ పగిలినతరువాత ఆకుపసరుకాంతిని నీలికాంతిని వలెనే కట్టు కట్టుటకు పూర్వ మొకగంటనుండి ప్రయోగింపవలెను. అది పుండును తప్పక త్వరగా కుదర్పగలదు. లాంతరు దొరకని వారు నీలివర్ణోదకపు తడిపొత్తిని గట్టిన అదేఫలితము నిచ్చును. ఉదయము సాయంత్రములందు ద్రావిన ఒక్కొకఔన్సు నీలివర్ణోదకము కలరా ప్లేగు కాలములందు వాని నాపుటకు సమర్థమగును.

వైరూప్యౌషధ పద్ధతివారు చేయునదిలేక చేతులు వెల్లకిలవేసిన రాచపుండ్లు కుదర్ప ఆకుపసరువర్ణము సమర్థమైనది. ఆకుపసరువర్ణోదకము లోనికిని ఆకుపసరువర్ణకాంతి పుండుపైనను ప్రయోగించుటచే రాచపుండ్లు స్వస్థపడును. తిరునల్వేలిజిల్లా, పాలమకోటవాసి కీమధ్య ఆకుపసరుకాంతి ఆశ్చర్యకరముగా



కుదిర్చినది. అతడిందువలననే రాజీనామా దాఖలు చేసెను. ముప్పాలుభాగము ఆకుపసరు కాంతియే గుణకారియయ్యెను. ఆకుపసరునీరెట్టి సవాయిలనైనను కుదుర్చును. పైకి ఆకుపసరుకాంతి ప్రయోగించవలెను.

న్యుమోనియా ఊపిరితిత్తులలో కలుగు అధికోష్ణత యొక్క ఫలితము. నీలివర్ణోదకమునకన్న ఊదావర్ణోదకము గుణతమము. ఊపిరితిత్తులకు కొంత మెరుపు అవుసరము. ఊదారంగులో కొంచెము మెరుపు కలిసిన నీలివర్ణముండుటచే అది యూపిరితిత్తులలోని వేడిమిని, బాధను మాన్పి జ్వరమునుతగ్గించి వ్యాధి గుదుర్చును.

నాతమ్ముఁడొకతూరి యొకమోస్తరు న్యుమోనియాచే బాధనొందుచు ఊదావర్ణోదకముచే నిరువది నాలుగు గంటలలో స్వస్థతనొందెను. దేహమునం దెచ్చోఁగాని [మెరుపురంగు] ఉష్ణాధిక్యతయగునేని దానినిఁ గుదుర్చుటలో నీలివర్ణము గుణతమమైనది. ఇట్లే యెవరికైనను తేలు, కందిరీగ మొదలగునవి కుట్టినట్లయిన ఆ ప్రదేశముపై నీలివర్ణోదకము ప్రయోగించుటచే స్వస్థత చేకూరును.

నీలివర్ణముయొక్క మహిమను తెలుపు రెండు ఆశ్చర్యకర వృత్తాంతముల వివరింతును:—

మీరతులో నొక మనిషి గలఁడు. అతనికి తాగుడు అలవాటుపడినది. లాహోరు పోవుచు మార్గమందు జ్వరపీడితు డయ్యెను. కాలేయము వృద్ధిఁబొంది నొప్పిసాగించెను. అక్కడనొక వైద్యుని చికిత్సలో నుండెను. నయముగాక అటనుండి మైనపూరునకు మరలి యట మరియొక వైద్యుని చికిత్సలోనుండి లాభములేక మీరతులో నొక వైరూప్యౌషధ వైద్యుని చికిత్సనుకోరెను. అతడు తనమందులు 4-5 దినములు ప్రయోగించి ఫలితముగానక నాకొరకై పంపి రక్షింపఁగోరెను. ఎంతకాలములో నయము కావలెనని యడిగితిని. "రేపు" అనునతని కోరికపై "నావిధానము ననుసరింతువేని కుదుర్తు" నని చెప్పితిని. రెండునీలిసీసాలు దెప్పించి 2 గంటలకొక మోతాదు చొప్పున నీలివర్ణారోపితోదకము నొసంగితిని. నీలికాంతిని సయితము వానిపై బ్రయోగించితిని. ఆదినమున మధ్యాహ్నము చికిత్స ప్రారంభించితిని. 4 గంటలకు మరునాడు కచేరినుండి వచ్చిచూడగా అతడు స్వస్థుడై యుండెను. 'శైత్యముగానున్నది. నీలికాంతిని తీయు



మని కోరెను. జ్వరముపోయినది. నొప్పు లుపశమించినవి. కాలేయము స్వస్థితినిపొందెను. వైద్యశిఖామణిని (Doctor) బిలిపించి నిమ్మళించిన దేమో కనుగొను మంటిని. ఆతఁడువచ్చి యెట్టి వ్యాధియు కానరాదని చెప్పెను. లోకములో నేమందైనను యింత త్వరగా కుదుర్చగలిగి యుండునా?

ఆ మీరతులోనే యింకొక వృత్తాంతము.

ఒక గొప్పవర్తకునికి 17 సంవత్సరముల కుమారుఁడు గలఁడు. అతడు, జ్వరము, సంధి, విరేచనములతో బాధపడుచుండెను. అన్నిపద్ధతుల ఔషధములు వాడఁబడినవి. లాభము లేకపోయినది. అతఁడు నాచికిత్సలోనికి వచ్చెను. అప్పటికి దేహమున నెమ్ములుదక్క రుధిరాధికములు లేవు. అంత చిక్కిన మానవుని నప్పుడేజూచితిని. అతనికి నీలివర్ణోదకమును నీలికాంతిని ప్రయోగించి 15 దినములలో గుదిర్చితిని. అతనికి నీలివర్ణపు కుప్పెలోనుంచి 10 నిమిషములు సూర్యకాంతిలో నుంచిన పాల నిచ్చుచుంటిని. అది మిక్కిలి తోడ్పడినది. 6 మాసములలో మనిషి పుష్టినొందెను. అప్పటికి అతనికి బట్టతల యాయెను. కారణము పాతవెంట్రుకలు

పోయి క్రొత్తవి వచ్చుట యని చెప్పినాడు. అతనిప్పుడు గృహస్థుయి పిల్లలతో నున్నాడు.

ఇప్పు డిదియంతయు విశ్వాసఫలితమేగాని, రంగుల మహిమ యిందేమియు లేదనియు నెవరయినను జెప్పగలరా? నిజమునకిది క్రొత్తవైద్యము గనుక నెవరును నమ్మరు. నేను యిద్దరు శివిల్ సర్జనులతో నాసిద్ధాంతముల జెప్పితినిగాని వారు నమ్మరైరి. 18 సంవత్సరములు గల యొకనికి మలబద్ధము గలిగినది. లేత పసపురంగు సీసాలోని నీటిని త్రాగుమని జెప్పితిని. అతడు నా సలహా ననుసరించెను. కాని సీసానంతను త్రావెను. అందువలన కడుపులో నొప్పిపుట్టి విరేచనములు అతిసారముగ సాగించెను. కాని అతడు నీలివర్ణోదకముతయారుచేసికొన జాగ్రతగలవాడు. కనుకనతఁడానీటిని త్రావి స్వస్థుడయ్యెను. ఆ రంగే యతని వ్యాధికారణమని తృప్తి గలిగినది. కనుక రంగుల వైద్యమునందు విశ్వాసములేని వారు తామే యీరంగులను వాడి చూచిన తృప్తి కాగలదు. ఈ 11 సంవత్సరములలోను ఒకనికే యీచికిత్స నిరుపయోగమైనది. కారణము నాకు తెలియదయ్యె. ఇతరులు వందలాది నా



చికిత్సనందిరి. రంగులయొక్క గుణములు ప్రత్యక్షముగా నగుపడుచుండినవి.

నీలివర్ణమును గురించి చెప్పతగిన దంతయుఁ జెప్పితిని. ఇక నితరవర్ణములం గూర్చి ముచ్చటింతును.

## ౪ చిక్కని నీలివర్ణము

ఈ రంగులలో కొంచెమెరుపు కలిసియుండును. నీలిమందుయొక్క వర్ణమనవచ్చును. ధూమ్రవర్ణమనవచ్చునుగాని అందెక్కువ మెరుపుండును. కొన్ని వ్యాధులకు నీలివర్ణ మవుసరమేగాని కొంచెమెరుపు గూడ గావలయును. ఊపిరితిత్తులకు శ్వాసాశయములకును సంబంధించిన వ్యాధులకన్నిటికిని కొంచెమెరుపుకలసిన నీలివర్ణమవుసరము. ప్రేవులలోని దుష్పదార్థములను నెట్టివేయుట కెరుపువర్ణము కావలయును.

వృద్ధులును, బలహీనులును యెక్కువ శైత్యమును భరింపఁజాలరుగాన సర్వదా నీలిమందువర్ణమే ఉపయోగకరము.

న్యుమోనియా, కింక, తమకశ్వాసము, మొదలగు వ్యాధులు లోనికినీలిమందువర్ణోదకము నిచ్చుటచే శాంతించును.

కాలికాజీర్ణమున కిది పెట్టినపేరు. అది కడుపులోని మంటను, కక్కులను విరేచనములను ఆపి దేహమున కారోగ్యము నొసంగును. జీర్ణాశయమును బలపఱచును.

## ప సు పు

ఈ రంగుసీసా లరుదు. స్వచ్ఛమైన పసుపువర్ణపు సీసాలు దొరుకవు. వానిలో కొద్దిగా నెఱుపు కలిసి యుండును. కనుక నీవర్ణమునే నారింజవర్ణ మన వచ్చును. ఇది ఆంత్రసంబంధమగు మలబద్ధమును బోగొట్టుటలో శ్రేష్ఠతమవర్ణము. ఒకేతూరిగా నుష్ణమును గలిగించుట ప్రమాదకరమే యైనను నెమ్మదిగా, నిలబడి యీ వర్ణమును లోనికి ప్రయోగించు నెడల నెట్టి కాలికమైన మలబద్ధమైనను దీనిచే కుదురుట నిశ్చయము.

కాన వర్తకులు, న్యాయాధీశులు, గుమాస్తాలు, వ్రాయసగాండ్రు లోనగు నెక్కువకాలము కూర్చుండి పనిజేయువారి కీవర్ణము మిక్కిలి ప్రయోజనకారి. వారు కూర్చున్న చోటనే గంటలాదికాలము లేవక కూర్చుండవలసియున్నది.

20 సంవత్సరములలోపు, 15 సం॥ ర॥ లోపువారును



యీ వర్ణమును యెరుపునకు మారుగా వాడ వచ్చును. ప్రకృతి చికిత్సకు చాల సహాయపడి కొద్దియెరుపుతోనే వ్యాధిని కుదుర్చును. నా అభిప్రాయమిది:—ఒక 15 సంవత్సరముల పడుచు వానికి మలబద్ధము. వాని దేహమం దిదివరకే స్వాభావికోష్ణతగలదు. కాన యెరుపు ప్రయోగించుట మంచిదిగాదు. అప్పుడు పసుపువర్ణారోపితోదకము నొసంగిన వాని దేహమం దిదివరకే సరిపోయినంతయున్న స్వాభావికోష్ణత కుద్దీపన గలిగించి చికిత్సకు సాయపడును.

ఈవర్ణ మన్నిరకముల కుష్ఠులకును ప్రయోజనకారి; గాని వ్యాధి కుదురునప్పటికి చికిత్స ఆరుమాసములు పట్టును. సూర్యోదయ సూర్యాస్తమయములందు మాత్రమే దినమునకు ఒక్కొక్క ఔన్సు చొప్పున రెండు మోతాదులు యీ వర్ణోదకము నొసంగినఁ జాలును. అస్తమయమునకు కొంచెము పూర్వమైనను యిబ్బందిలేదు. వారము, పదిరోజులలో ప్రేగులు వికసించి కొద్దికొద్ది అన్య పదార్థము వెడల నారంభించును. ఒకమాసములో రోగిదేహమునందు పూర్వమునకన్న యెక్కువరక్తము చేరును. 3 మాసములలో పుండ్లలోనుండి పులి

నీళ్ళకు మారుగా రక్తమువచ్చి 6 మాసములలో వ్యాధికుదురును. ఇంకొక రెండు మాసములలో తత్వము బలముజెంది యింక నెన్నటికిని వ్యాధి వచ్చునను భయముండదు. దినమునకు రెండు మారులుకన్న పేగులు వికసింపకుండుటకై మోతాదుల హెచ్చుతగ్గులను పేగులందలి యున్నమెక్కువగా కూడదనట్లు జాగ్రత్తగా ప్రయోగించవలెను. బియ్యము పాలు, చేపలు, పెరుగు, బెల్లము మొ॥ యీ చికిత్సకాలములో మానవలయును. పప్పుదినుసులును, గోధుమలు, శ్రేష్ఠమైనవి. దేహపోషణమునకును, తత్వముయొక్క నిర్మాణమునకును వెన్న, నెయ్యి అవుసరము. దేహమునందన్య పదార్థజలములను బెంచునట్టి లవణమును సాధ్యమైనంతవరకు తగ్గింపవలయును. భారతీయులలో నీ వ్యాధి అంటువ్యాధిగా పరిగణింపఁబడి కుష్టురోగులు బహిష్కరింపఁబడుచున్నారు.

ఒకడీ యసహ్యాకరమైన వ్యాధివలన పనిలోనుంచి చాలించుకొనెను. వానికి చికిత్సచేసి పూర్తిగా కుదిర్చితిని. అతఁడు శివిలుసర్జనుల సంఘమువారిచే పరీక్షింపఁబడి యారోగ్యవంతుఁడుగా నిర్ధారితుఁడయ్యె. అతఁడు సామాన్యపు వనస్పతి యొకదాని



రసమును దినమునకు రెండు తులములు 6 మాసముల కాలము సేవించెను. ప్రభుత్వమువారొక వైద్యసంఘమును విశేషధనవ్యయము జేసి కుష్టము విషయమై తమ యభిప్రాయము నొసంగుటకై యేర్పరచినట్లు వింటిని. సమ్మిశ్రమై, సందిగ్ధమై యున్న వైరూప్యౌషధ పద్ధతిని పరీక్షించుటకన్న యీచిన్న విషయములను పరీక్షించిన యెక్కువ ప్రయోజనకారిగా నుండగలదు. అది తక్కువవిలువలో మానవజాతి కెక్కువ యుపయోగకారి యగును. అప్పుడు వైద్యమునకుండు అనిశ్చయము, అపవాదము పోయి, గణితము, ప్రకృతిశాస్త్రము వలె నిశ్చయ శాస్త్రము కాగలదు. ప్రజలక్షేమమే యభిలాషగా గల దయామయులగు ప్రభుత్వమువారికి యీవిషయమై సలహానొసంగ నాశక్తిని ధారవోయ సంసిద్ధుడను. ఈ ఆదర్శము ఉచిత ఔషధాలయము లుంచుటకన్నను. విలువగల ఔషధము పంచుటకన్నను, కుష్ఠరోగాశ్రయముల స్థాపించుటకన్నను తేటయైన మార్గము.

## ౬ ఎరుపువర్ణము

ఈవర్ణము ఉద్రేకజనకమై, రూక్షమై, కర్కశమైన వర్ణమైయున్నది. దేహమునందు గుప్తముగానున్న

కాలికవ్యాధుల గుదుర్చుటలో నిది సమర్థమైనది. అది సహజమగు నీలివర్ణము [వాతము]చే ముడుచుకొనిపోయినవానిని వికసింపఁ జేయును. ఇది కొలదిగానున్నట్టియు సంపూర్ణమైనట్టియు పక్షవాతముల నయముజేయును. వాయువునొప్పుల నిది నయముఁ జేయును. బాధిత దేహభాగముపై యెరుపువర్ణ కాంతిని ప్రయోగించిన దైశికపక్షపాతములు నిర్మూలించును.

నేనొక యాశ్చర్యకరమైన వ్యాధిని కుదుర్చుచుంటిని. మంచి బలముగల 25 సం॥ల వయస్సుగల పడుచువాఁడొకడు పూరిండ్లుగల గ్రామములో వసించుచుండెను. దురదృష్టవశమున కొంపలంటుకొనెను. వాసములు లాగి, గడ్డి లాగి, కొంపలలో జొరఁబడి గుడ్డలు, వస్తువులులాగుకొనివచ్చి చాలప్రయాసపడెను. నిప్పుచల్లారునప్పటికి అతని యీ సాహసమైన ప్రజోపయోగకార్యము పూర్తియగునప్పటికి, అతని దేహమంతయు నుష్ణించి దాహము గలిగెను. కుతిదీర చల్లనినీరు ద్రావెను. శీతోష్ణములకు గలిగిన యీ అకస్మాత్సంభవమువలన నతని దేహమంతయు నెర్రని దద్దురులు బయలుదేరెను. మిక్కిలి బాధ గలిగెను. అతని దేహము దినదినము క్షీణించు



చుండెను. ఏవైద్యుఁడును నిజమైన చికిత్స కనుగొనలేకపోయెను. అతఁడుమాత్రము నానాటికి దిగనాసిల్లుచుండెను. అతనిసవ్యహస్తమును బాహువులును నానాటికి క్షీణించి తక్కిన అవయవములకన్న పల్చనై, వ్రేళ్ళు స్పర్శజ్ఞానమును గోల్పోయి, వంగి, కొరడువారిపోయెను. అతని యెడమకాలు అంతకన్న కొంచెము తక్కువ చెడిపోవుటచే నడువ గలఁడు. అగ్నిప్రమాదమైన 14 దినముల కతఁడు నావద్దకు వచ్చెను. అతని కాలికిని, చేతికినీ యెర్రనివర్ణోదకమును పైపూతకు నిర్ణయించితిని. దినమునకు సీసానిండనుండు నీటి నిచ్చుచుంటిని. చేయి, కాలు దినమునకొక గంటయెండలో వేడినీటిలో నుంచెడివాఁడను. ఈ చికిత్స వ్రేళ్ళకు స్పర్శజ్ఞానమును గలిగించెను. కృశించియున్న దేహభాగములందు రక్తాదికములు జేరనారంభించెను. తరువాత కొన్నిమాసములకు వానికి దాదాపు పూర్తిగా నిర్మూలించినట్లు చెప్పినాఁడు. తరువాత అతనిటనుండి బదిలీయగుటచే నతని సమాచారము తెలియరాలేదు. ఈ రంగులవైద్యమునకుతోడు మెస్మరిజ [ఆత్మశక్తి] ప్రయోగముచే యెర్రని పొక్కులు తగ్గి దేహమంతయు బలుపుచెందెను. పక్షవాతపు ప్రథమ

దశలో ననగా పాదములు బరువెక్కి నడువలేకుండు స్థితిలో రోగుల స్వస్థపరచితిని. పాదములపై నెర్రని కాంతిని, లోనికి యెర్రని వర్ణోదకమును బ్రయో గించుటచే నీవ్యాధి కుదిరినది.

## ౭ వ్యాధులు—వాని చికిత్స

రంగుల తత్త్వవివరణమైన తరువాత మానవ దేహము నందుగలుగు వ్యాధులేవో వాని కేరంగుచే నేవ్యాధి కుదురునో వివరించుట ప్రారంభకునకు వ్యాధులతో పెనగులాడునప్పుడు ప్రయోజనకారి కాఁగలదు.

## జ్వ ర ము లు

వివిధరూపములుగల యీ వ్యాధిచే మానవులలో నెక్కువ భాగము మృతినొందుచున్నారు. దేహము నందు ఎరుపువర్ణ మెక్కువగుటవలననే అనేక విధ జ్వరములు గలుగును. ఒకానొకప్పుడది మేధస్సు నాక్రమించును. అప్పుడది మేధోగత జ్వరమగును. ఒకప్పు డాంత్రముల నాక్రమించి నాడీజ్వరమగును. కాలేయము నాక్రమించి కాలేయజ్వరమగును, లేక పైత్యజ్వరమగును. దేహమునందు అకస్మాత్తుగా గలిగిన శీతోష్ణపు మార్పులవలన దేహమంతయు నాక్రమించి వరుసచలిజ్వరమగును. ఆక్రమణ యధి



కముగా యగునేని వరుసజ్వరమగును. దేహమునం దపుడన్యపదార్థము జేరును. దానిని బహిష్కరింపఁ బ్రకృతిసేయు ప్రయత్నమే జ్వరము. ఉ. మశూచి కము, మాంససంతానిక, ఉదర్దము. తరువాత నామ త్వచమును యెండించి విషపుపడిసెము, కింకదగ్గు, తమకశ్వాసము జ్వరములయొక్క స్వరూపమెట్టి దైనను యేజ్వరమైనను దేహమునందలి యధికోష్ణత [యెరుపు] వలన గలుగును. చికిత్సయొక్క ముఖ్యా దర్శ మద్దాని నందుండి బహిష్కరించుటయే. చికి త్సకు ప్రకృతి చాలవరకు తోడ్పడును. అది చికి త్సను వ్యాధిప్రదేశమునకు జేర్చును. ఉ. ఒకనికి అతిసార మంటుకొనినది. నీలివర్ణోదక ప్రయోగము జేసిన యితరభాగములకన్న ఆంత్రముల కెక్కువ నీలివర్ణోదకము గలుగును. కనుక దైశికచికిత్స అనవ సరము. లోనికి పుచ్చుకొనిన వర్ణోదకము వ్యాధిగల ప్రదేశమును బలపఱచి స్వస్థపరచును. వీలుచిక్కిన యెడల ఉష్ణబాధగల భాగమున నీలివర్ణకాంతిని ప్రయోగించిన త్వరలో స్వస్థతచేకూరగలదు.

విషజ్వరము అనగా మేధోగతజ్వరము:

నీలివర్ణకాంతిచే సులభముగా కుదురును. కాని

ప్రేవులు పట్టుదప్పియున్నపుడు నీలివర్ణోదకము సహా ప్రయోగించుట గుణతరము.

**నాడీజ్వరము:**-నీలివర్ణోదకమువలననే నిర్మూలించును. వ్యాధి నిర్మూలించువరకు యెట్టి ప్రమాదము జరుగకుండుటకై ఉదరమును కప్పియుంచుట మంచిది.

**విషమ, పరుసజ్వరములు:**-నీలివర్ణకాంతి సయితము జ్వరమధికముగా నున్నప్పు డవసరమైనను, నీలివర్ణోదకమువలననే కుదురును. చలిజ్వరములు సాధారణముగా వర్షర్తు తుదిభాగమునందు ప్రబలముగా నుండును. ప్రేవులును, జీర్ణాశయమును బలహీనత నొందిన తరువాత జ్వరము కాన్పించును. కనుక రాత్రియందు నిద్రనిద్రకుమధ్య 2ఔన్సుల చొప్పున పీతవర్ణోదకము పుచ్చుకొని ప్రేవులను శుభ్రపరచుకొనుట మంచిది.

**పొంగుజ్వరములు:**—ఈ జ్వరములలో దేహమునందలి యన్యపదార్థ బహిష్కారమునకై ప్రకృతి చేయు ప్రయత్నము నడ్డగింపరాదు. కాని యుపద్రవకర చిహ్నముల నడ్డగింప జాగ్రత్తపడవలెను. మసూచికము, ఆటలమ్మ, పొంగు, ఉదర్దములందు



దాహముండునేని నీలివర్ణోదకము నీయవలెను. సంధి యారంభమగునేని నీలికాంతి ప్రయోజనకారి కాగలదు. పొంగులవృద్ధి నాపుట ప్రమాదకరము. అట్లు ఆపిన ప్రాణాపాయము సంభవించితీరును.

నా పెద్దకుమార్తెకీమధ్య నుదర్దము సంభవించెను. తేపకు 2 గంటలు చొప్పున ఆకుపసరువర్ణకాంతి ప్రయోగముచే ప్రమాదము, దేహమున వేళ్ళు పారకయుండుట మానినది. నిర్మూలించినది. నే నింటివద్దలేకున్నను నాకుటుంబములోనివారికి వర్ణచికిత్సాతత్వము తెలిసియుండుటచే వ్యాధి తెలియకున్నను, ఉష్ణాధిక్యతవలన పుండ్లుకలుగుట జూచి ఆకుపసరువర్ణకాంతిని ప్రయోగించి ప్రాణమును రక్షించిరి.

**వాతజ్వరముమి:**—ఈ వాతవిశేషణమువలన నెరుపువర్ణలోపముచే గలుగు జ్వరములన్నియునని నా యభిప్రాయము. అది రాత్రులయందు వృద్ధిజెందును. తెల్లని మూత్రము దేహమునుండి త్వరత్వరగా వెడలును. ఒకప్పుడు విరేచన బద్ధకము మరియొకప్పుడు తెల్లని విరేచనములును గలుగవచ్చును. నారింజవర్ణోదకము దానిని త్వరగా కుదుర్చును. ౩,4 మోతాదులు చాలును. శిశువులకు 1, 2 చాలును.

**శ్లేష్మజ్వరములు:**—విషపుపడిసెము (Influenza) తమకశ్వాసము, కింకదగ్గులు, నీలి లేక ఆకుపసరు వర్ణకాంతి, నీలిమందువర్ణపు నీటిని ప్రయోగించుటచే కుదురును. విషపు పడిసెము ఆకుపసరుకాంతి వల్లను, నీటివల్లను; కింకదగ్గు, తమకశ్వాసము నీలిమందు కాంతి వర్ణోదకము వలనను కుదురును.

కలరా, అతిసారముల చికిత్స యిదివరకే వివరింపబడియె.

## దేహతత్వమునందలి వ్యాధులు

సంధివాతము, వాతము, క్షయ అనునది. సంధివాతము తరుణము, కాలికమునని రెండువిధములు. తరుణము నీలికాంతి, నీలివర్ణోదకములచే కుదురును. కాలికవ్యాధి నారింజవర్ణకాంతి, ఉదకములచే కుదురును.

వాతమునకు నారింజవర్ణోదకమును, క్షయకు నీలిమందు వర్ణోదకము, గుండెలపై ఊదాప్రయోగము అవసరము.

## నా డీ వ్యా ధు లు

**మేధోతాపము:**—నీలికాంతి మిక్కిలి ప్రయోజనకారి. ఇది శిశువులలోగానబడును. జ్వరము చిరాకుతో



ప్రారంభమగును. తరువాత మత్తుప్రారంభించి ప్రాణము తీసివేయును. వ్యాధి కడసారి లక్షణములు కనబడునపుడీ నీలికాంతిని ప్రయోగించినను వెంటనే అకస్మాచ్చిహ్నములను తగ్గించి వ్యాధిని కుదుర్చును. **అంగవికృతి:**——ఈ దుర్వ్యాధినుండి నీలికాంతి రక్షించును.

**అపస్మారము:**—దీనికొక గుర్తులేదు. ఎట్టి మానసోద్రేకమైనను అపస్మారమనబడును. 'స్త్రీవ్యాధు'లను అధ్యాయములో యీ విషయమై చర్చింతుము.

మూర్ఛ అనగా పడిపోవుటకు దేహారోగ్య లోపమును దానివలన మేధస్సునకు గలుగు ఫలితమును గారణము. నారింజ వర్ణోదకమును లోనికిచ్చిన చాలవరకు తత్వము బాగుపరచును. నీలిగాని ఆకుపసరుకాంతిగాని తలకు ప్రయోగించిన ఆకస్మికపాతముల భరింప శక్తిగలుగును. మూర్ఛ రాకపోకలతో నిమిత్తములేకయే మూర్ఛలు వచ్చుకాలమునందొక పక్షమువరకు మానక ఈ చికిత్స చేయవలయును.

**బాలచేష్ట:**—నీలివర్ణకాంతి ముఖమునకు, శిరస్సు

సకు ప్రయోగించిన కుదురును. అనుబంధము చూ.

**శిశురోదన:**—పైవలెనే చికిత్స.

**తలనొప్పి:**—నీలి, ఆకుపసరు కాంతులలో నేకాంతియైనను మంచిది. తలనొప్పి దారుణమునగాని, వాతమునగాని, పూర్ణముగాగాని, పార్శ్వముగాగాని నీలిలేక ఆకుపసరుకాంతిచే కుదురును. ఇతరములగు శిరోవేదనలు సయిత మీ చికిత్సచే కుదురును. ఈ కాంతిని జూచినను మనోనాడులను చల్లపఱచును. మనోవ్యవసాయము నెక్కువగా గలవారు దినమునకు 1-2 గంట లీ కాంతిని జూచిన హాయినొందెదరు. తరువాత నిద్రపోఁగోరిక గలుగునంత సుఖము గలుగును. విచారగ్రస్తు లీ కాంతియందు గూర్చుండుటవలన మిక్కిలి ప్రయోజనకారి యగును. తరువాత మనోద్రఢిమ యేర్పడి చక్కనిఆలోచన కలుగును. అది మనోస్థిరతను గలిగించును.

## శ్వాసాశయ వ్యాధులు

**శిరః శైత్యము:**—వాతముయొక్క దుష్ఫలితములను ఆకుపసరుకాంతి తీసివేయును. కాలికవ్యాధులను సహా యీ చికిత్సచేతనే గుదిర్చితిని.

**ఎలుగువాపు:**—నీలివర్ణోదకము కుదుర్చును. నీలిమందు వర్ణోదకము గుణతరము. వ్యాధి గొంతులో



నుండును. మోతాదు ½ తులము చొప్పున కొద్దిగా నేర్పఱుపవలెను. అట్టివి గొంతులో నుష్ణము తగ్గించుటకై వెంటవెంటనే అనగా అరగంట కొక మోతాదు చొప్పున నీయవలెను. అట్టివి దినమున కారు చాలును, ఉదయము 3; సాయంత్రము 3 అయిన బాగుండును.

సాత్వవథదాహము లేక స్వరపేటికలో మంట: పైవలెనే అరగంటకొక అరతులము చొప్పున శాంతించువరకు నొసంగవలెను. తరువాత నాపినచో నదివరకే చేరిన వర్ణోదకము సంపూర్ణ స్వాస్థ్య మొసంగును.

**కాస:**—తరుణము కాస నీలివర్ణోదకముచే గుదురును. కాలికము, నారింజవర్ణోదకముచే గుదురును. కాలిక వ్యాధులం దారోగ్యముతగ్గి యుండునుగనుక చికిత్స కొన్నిమాసములు తిన్నగా జరుగవలెను. కాలిక వ్యాధులందు చికిత్స నెమ్మదిగా జరుగవలయును. వారము పది దినములలో ఫలితము గానరాకున్నను జీర్ణకోశములు వికసించిన తరువాత వ్యాధి కొద్దికొద్దిగా తగ్గనారంభించును.

దగ్గు:—ఈవ్యాధి అనేక విధములు. దగ్గువెంట శైత్యమును గలుగును. ఇదే ఉబ్బసపురోగని బాధ

పెట్టును. కాని దానిని రెండు విధములుగా భాగింతును. తడిదగ్గు పొడిదగ్గులని. కఫము తెగిపడక, యెన్నిసారులు దగ్గిననోగాని కఫము తెగిపడనిదగ్గు పొడిదగ్గనియు, ఎంత గట్టి కఫమయినను ఆయాసములేక తెగిపడుదానికి తడిదగ్గనియు బిలుతును.

బాధకలిగించు పొడిదగ్గు [కోరింతదగ్గు.]: — నీలిమందు వర్ణోదకముచే నీవ్యాధి కుదురును. అందువల్ల కఫము చెమ్మగిల్లి యెక్కువ ఆయాసములేకయే తెగిపడును. అప్పుడు రోగికి హాయి కలుగును.

జిగటగానుండి కాండ్రించి యుమియుటకు రాయివలె కష్టముగానుండు విషయములలో నారింజవర్ణోదకము గుణతరము.

తడిదగ్గు:—నారింజవర్ణోదకముచే కుదురును. శ్వాసాశయము లారోగ్యము నొందును. కఫము వృద్ధిజెందకయున్న కఫము వెడలిపోవును. చికిత్స నెమ్మదిగా జరుగదగును. ఉదయ మొక మోతాదు సాయంత్రిమొక మోతాదు చొ॥ పుచ్చుకొనిన రోగము నొక పక్షములోఁ గుదుర్చును.

క్షయ.

కష్టతమమైన శ్వాసయు, హృదయమునందు



నిరోధమును కష్టమును రోగి బొందును. బాధాకరమైన శ్వాసయగుటవలన రోగికి మరణమే గుణతరమని యెంచును. లోతైె, వెడల్పయిన హృదయము గల మానవులకీ వ్యాధిరాదు. కొండప్రదేశ వాసులకివి రానేరావు. కాని తేమగల బయళ్ళయం దీవ్యాధి వేళ్ళు పాతుకొనును. సాధారణముగా ముందు జీర్ణశక్తి తగ్గి, తరువాత దేహబలముతగ్గి, కఫము హెచ్చి, వేడి తగ్గును. శ్వాసాశయమందలి శైత్యముచే కఫమారిపోయి ప్రకృతిచే బయటికి త్రోసివేయ ప్రయత్నింపబడిన శ్వప్లుతశ్వాసలు కలుగును. దీని తాకిడి సాధారణముగా నుదయముల రోగికి దగులును. అట్టితఱి నారింజవర్ణోదకము గుణకరము. ఒక గంటకాలము పది నిమిషముల కొకతులము చొప్పున యిచ్చుచుండవలెను. రోగికి విశ్రాంతి కలుగును. కలుగకున్నను 3, 4 గంటల వరకు తిరుగ నేమియు నియ్యరాదు. అదివరకే త్రాగిన నీటికి ప్రకృతి సాయపడి విశ్రాంతి గలిగించును. అవుసరమగునేని అదే మోతాదులు 3, 4 గంటల తరువాత సాగింపవలెను.

విశ్రాంతి కాలమందు భోజనానంతరమొక ఔన్సు నారింజవర్ణోదకమునుఁ దీసికొనిన బలవర్ధకౌషధము

గాను, జీర్ణకౌషధముగాను బనిచేయును. తరుణ వ్యాధులందు ప్రారంభదశలో నీలిమందువర్ణోదకము గుణతరముగా గాన్పించినది. కాలికావస్థను పొందక దేహమునం దుష్ణముండి చలిగాలిలో తిరుగువారికి సాధారణముగా గుణతరమని నా అనుభవములో తోచినది.

**న్యుమోనియా:**— విషయమై చికిత్స యిదివరకే వివరింపబడినది.

## ముఖ, సాప్తపధవ్యాధులు

**సర్పి:**—నాలుక, పెదవులు, దవుడలు, పంటి చిగుళ్ళు, వీనియందు తెల్లని పొక్కులు మొదలగు నవి లేచును. ఇవి సాధారణముగా శిశువులకు పెదవుల లోపలిభాగమందు లేచును. అవి క్రిందికి, పొట్టలోనికి, ప్రేవులలోనికి దిగి అపాయము కలిగించును. అది యుష్ణాధిక్యతవలన గలుగును. చిరాకు జ్వరము గలసి కాన్పించును. 3. 4 గంటలకాలము అరగంటకొక అరతులముచొప్పున నీలివర్ణోదకము నిచ్చుట ప్రయోజనకారి. తరువాత ప్రకృతిని చికిత్సకు సాయపడనీయవలెను. తరువాత 24 గంటలకు నయముకానియెడల చికిత్స తిరిగి ప్రారంభింప వచ్చును.



**పల్లునొప్పి:**—ఈవ్యాధి చిగుళ్ళమంటలలోగాని లేకగాని వచ్చును. ప్రారంభములో నీలివర్ణోదకము పుక్కిలించుటగాని లేక నోటిలో పోసికొని నాలుకతో వ్యాధిపీడితభాగమున కా నీటిని త్రోయుటగాని ప్రయోజనకారి కాఁగలదు. ఇట్లు 5, 6, 7 సార్లు గూడ జేయవచ్చును. చిగుళ్ళు మంటలేనియెడల నారింజ వర్ణోదకము గుణకరము. వృద్ధాప్యమువలన పన్నులు తీపువచ్చునేని సర్జనుచేత తీసివేయించుట ఉచితము.

**చిగురువాపు:**—బలముతగ్గిన పన్నులకు చలిగాలి తగులుటచే నీవ్యాధికలుగును. నోటిలో నీలివర్ణోదకము పోసికొని కొంచెముసేపుంచి పుక్కిలించిన వేడితగ్గి వాపుపోయి వ్యాధికుదురును.

**దంతోత్పత్తి:**—శిశువు లీవ్యాధివలన చాలబాధ నొందెదరు. బలహీనులగు శిశువు లీవ్యాధిని తరింపజాలరు. వేడిపెరిగిపోవును. ఆఫలము కనులకుసహా బాధకలిగించును. అప్పుడు శిశువు దుస్థితిఁబొందును. కనులు తెరపిడిబడక అణువులు బయలుదేరును. ఈవ్యాధిని కుదుర్చుటకు నీలికాంతి సమర్థమైనది. శిశువులనేకు లీవ్యాధితోఁ జత్తురు. పితరు లీ చిన్న చికిత్సను గ్రహించుట యుచితము.

గొంతునొప్పి—ఈవ్యాధిశైత్యముచేగాని, బడలిక వలనగాని గలుగును. అది తినునప్పుడుగలుగు నొప్పి వలన గుర్తింపనగును. గొంతు తఱచుగా యెరుపెక్కి వాచును. దాహము వృద్ధియైనప్పుడు ప్రమాదమగును. అది నీలివర్ణోదకపు 3, 4 గంటలకొకతూరియైన పుక్కిలింపు వలన సులభముగా గుదురును. ఇట్లది 24 గాని చివరకు 48 గాని గంటలలో గుదురును. నేను కాలిక వ్యాధులను 4, 5 దినములలో గుదుర్చుచుంటిని. ఇట్లే నీలివర్ణోదకము సాధారణముగా గొంతువ్యాధుల కన్నిటికి ప్రయోజనకారి.

## జీర్ణాశయ వ్యాధులు

ఆకలి దప్పులే దేహమందలి లోపాలోపములను జూపించును. అవి క్రమముగానున్న వ్యాధియేలేదు. హెచ్చుతగ్గులే రోగమునకు గుర్తులు. ఒకప్పు డెంత యాహారము దినినను తృప్తి గలుగనంతటి యా యాకలి రోగికిగలుగును. అప్పుడు విధిగా విరేచనములుకలుగును. ఒకప్పు డెంతయాహారముతో నైనను తృప్తికలుగునంతగా యాకలి తగ్గిపోవును. ఒకప్పు డాహారము జూచిన వాంతి గలుగును.

దాహమును యిట్లే ఒకప్పు డెన్ని లోటాల నీరు ద్రావినను దాహము తీరదు. మరి యొకప్పుడు



రోగికి దాహమే గలుగదు. కావున యెఱుపువర్ణాధిక్యతవలన ఆకలిదప్పులు వృద్ధియగుననియు, నీలివర్ణాధిక్యత వానిందగ్గించుననియు, వాని ననుసరించి చికిత్స చేయవలయుననియు జ్ఞప్తియందుంచుకొనవలయును.

**అజీర్ణము లేక మందాగ్ని:**—జీవించుటకు జీర్ణాశయమే ప్రధానమైనది. ఇది శిశువులలో నెక్కువగాను, వృద్ధులలో తక్కువగాను ఉండును. వృద్ధాప్యమునం దీశక్తి తగ్గితగ్గి ప్రాణావసాన మూహింపవీలగును. ఈ దేశములో ఆకలి సాధారణముగా 45 వ యేట తగ్గిపోవును. తగిన ప్రతిక్రియ జరుగని యెడల 60,65 సంవత్సరములలో మృత్యువువాత బడుదురు. ఈ దేశమునందును 60 వ సంవత్సరము వరకు జీర్ణశక్తి తిగ్గక 80, 90 సంవత్సరములు బ్రతుకువారును గలరు.

మందాగ్నికి కారణములు 2 :— రక్తవర్ణాధిక్యత, నీలివర్ణాధిక్యత [కారకము, వాతము]. రక్తవర్ణాధిక్యత గలవారి దేహములు చిక్కి సన్నముగానుండును. నీలివర్ణాధిక్యత గలవారు బలిసి చియ్యబట్టియుందురు.

నీలిమందు వర్ణోదకమువలన యెఱుపువర్ణాధిక్యత

తగ్గిపోవును. ఇదే యుదరమునందలి బాధను తగ్గించి జీర్ణశక్తిని గ్రమపఱచును. కాని యిదేవ్యాధి కాలిక మగునేని చికిత్స నెమ్మదిగా జరుగవలెను. నీలి మందు వర్ణోదకము దినమునకు 2 తూరులు తేప కొక ఔన్సుచొప్పున 1, 2 మాసములిచ్చిన వ్యాధి సమూలముగా నయమగును.

నీలివర్ణాధిక్యత లావు (వర్తులత) వలన గుర్తింప నగును. ఇది పరిశ్రమలేక యెల్లప్పుడొకచోట కూర్చుండుటవలన గలుగును. నారింజ వర్ణోదక మీ వ్యాధిని గుదుర్చును. ఇందునను చికిత్స తప్పక నెమ్మదిగా నుండవలెను. ఒక వారములో గలుగు రక్తవృద్ధివలన కొంత గుణము గాన్పించును.

వ్యాధికారణమేది [యెరుపుగాని, నీలిగాని] యైనను ఖాలీపొట్టలో నీరుత్రావుట మంచిది. అట్టితరి యది గుణకరమై త్వరలో స్వస్థతనుం జేకూర్చును. తక్కిన జాగ్రతలన్నియు—తినునప్పుడు బాగుగా నములుట, సాధ్యమైనంత తక్కువ జలమును బుచ్చుకొనుట మొదలగునవి గమనీయములు. నెమ్మదినడక ఉదరమునకు మంచిదిగాన అలవాటు చేయవలెను. తేలికయై, సులభముగా జీర్ణించుపదార్థముల సేవింపవలెను.



శీతకాలములోను, వర్షాకాలములోను దేహము ఉష్ణమును భరింపగలదు గాన నారింజవర్ణోదకము భోజనానంతరము సయితము సుఖముగా సేవింపవచ్చును. ఇట్లు ఆకాలములందు దినమునకు ఒక్కొక్క ఔన్సు గల 4మోతాదులు సేవింపవలెను.

గుండెమంట—ఇది అజీర్ణమున కొక చిహ్నము. అది సాధారణముగ వాత సం॥ తత్త్వములలో గాన్పించి 1ఔన్సు నారింజవర్ణోదకముచేఁ గుదురును. ఈ బాధ తగ్గి జీర్ణవ్యాపారము క్రమపడును.

వాంతులు, వికారము:—నీలివర్ణోదకముచే కుదురును. ఎందువలననగా నివి రెండును లోపలయెరుపు వర్ణాధిక్యతవలననే గలుగును. చూలింతరాండ్రయందిది యుదయములందు సంభవించును. గర్భస్థశిశువు కదల నారంభించిన నిది సర్దనగును. నీలివర్ణోదక ముపశాంతి నిచ్చును

కడుపునొప్పి:—అతిసార రోగుల కిది సాధారణముగాఁ గలుగును. ఒకప్పుడుదరమునందలి వాతము పోక నిలచి, బాధనుగలిగించును. నారింజవర్ణోదక మీ వాతపునొప్పినిఁ గుదుర్చును. అజీర్ణపునొప్పి నీలిమందు వర్ణోదకముచే వెనుక వివరించినట్లునెమ్మదియైన చికిత్సచే కుదురును. కొన్నిసమయములందు

భోజనానంతర మొకజామునకు వాయువుచే ఉబ్బి తిక్కగానుండును. ఇదియును నారింజవర్ణోదకముచేఁ గుదురును. ఒక పక్షము చికిత్స యవుసరము.

**పైత్యపుకమ్మడు:**—ఇది నీలివర్ణోదకముచే గుదురును. ప్రతి రెండు గంటలకును మూడేసి మోతాదు లిచ్చిన పైత్యము హరించును.

**పచ్చకామిల:**—ఇది పచ్చని కన్నులు, పచ్చని చూపు, పచ్చని చర్మమువలన గుర్తింపనగు. కామిలానేత్రమునకుఁ బ్రతిపదార్థమునుఁ బచ్చగానే గాన్పించును. నీలివర్ణోదక మీవ్యాధిని త్వరలో గుదుర్చును. వ్యాధియొక్క తీవ్రత ననుసరించి మోతాదు.

**అతిసారము:**—నీలివర్ణోదకముచే నాపవచ్చును.

**మలబద్ధకము, బద్ధకోష్టము:**—కాలేయము బిగిసి క్రమముగా నడువనప్పుడే యీవ్యాధి కలుగును. అదేపనిగా గూర్చుండుటయు నీవ్యాధికి కారణమే. నారింజవర్ణోదక ముదయ సాయంతనముల నొసంగిన నిది కుదురును.

**శూలనొప్పి:**— ఈనొప్పులకు నీలివర్ణోదకమే పరమౌషధము. ఈవ్యాధిబాధితునకు బదినిమిషముల



కొక ఔన్సుచొప్పున నిచ్చిన నొక గంటకాలములో స్వస్థపడును. మూడు మోతాదుల నిచ్చి ఆపవలయును.

**మూలవ్యాధి:**—ఇందు మొద్దు మొలలు, నెత్తురు మొలలు నని రెండువిధములు. యెల్లప్పుడు గూర్చుండు నలవాటువల్లనూ ఎడతెగని మలబద్ధమువల్లను గర్భవతి యగుటయు, నశ్వారోహణమునూ మత్తుపానీయముల యలవాటును మసాలా వేసిన యాహారమును భుజించుటయు నీవ్యాధికిఁ గారణములు. మొద్దు మొలలు నారింజవర్ణోదకముచేఁ గుదురును. ఈ యుదకము మలబద్ధమునుఁ దీసివేయును. అందువలన నీవ్యాధియొక్క తీవ్రత తగ్గును. పైకి నీలివర్ణోదక ప్రయోగము బ్రయోజనకారి. అది మొలల బాధను తీసివేసి రోగికి హాయి నిచ్చును. నెత్తురు మొలకలు యింతవరకును నేను చికిత్సఁజేయలేదు గాని పైకి నీలివర్ణోదక ప్రయోగమువలన నుపశాంతి గలుఁగునని నమ్మెదను. లోనికి నారింజవర్ణోదకముఁ బ్రయోగించిన మొలల నుండి యెక్కువగ రుధిరము బ్రవహింప వచ్చునుగాన నది సలహానీయజాలను.

**జీర్ణాశయదాహము:**—ప్రేవులలో మంట. ఈవ్యాధి

ప్రమాదకరమైనదే గాని నీలివర్ణోదకముచే సులభముగాఁ గుదురును. రోగతీవ్రత ననుసరించి మోతాదుల నిర్ణయింపవలయు.

## మూత్రపిండవ్యాధులు

**మూత్రపిండదాహము:**—దీనికి శైత్యము, మూత్రకృచ్ఛ్రరోగము లేక గాయములు కారణము. శైత్యము; పుండ్లు గారణమైనపుడు బాధిత భాగమునందున నీలివర్ణోదకముచే స్వస్థపడును. మూత్రకృచ్ఛ్రకు గారణమైనపుడు నారింజవర్ణకాంతి దానిం దీసివేయును. మూత్రపిండములందలి కృచ్ఛ్రములను దీసివేయును.

ఈ అవయవములందలి నొప్పి నొకదానిని నాశ్చర్యముగా గుదిర్చితిని. ఒకరోగి యీ వ్యాధిచే వరుసగా నేడు సంవత్సరములు బాధపడెను. ప్రతి మాసము నీబాధవచ్చుచుండెను. వాని దేహారోగ్యము, సరిగానుండలేదు. మూత్రపిండములపై నారింజవర్ణకాంతియు, లోనికి నారింజవర్ణోదకమును పుచ్చుకొన సలహానిచ్చితిని. మూడవరోజునమూత్రమునకుఁ గూర్చుండగా నసంఖ్యాకములగు చిన్న కృచ్ఛ్రములు బయలుదేరెను. అప్పటినుండి యతనికి మూత్రపిండములందలి బాధ శాశ్వతముగాఁ గుదిరెను. నేను యింతకాలికముగాని వ్యాధులనేకముల జయప్రదముగా గుదిర్చితిని.



**చురుకు:**—ఇది నీలివర్ణోదకముచేఁ గుదురును. అది మూత్రమార్గమునందలి లేక లోపలి పొరయొక్క బాధను లేక తాపమును దీసివేయును. ఈ నీలివర్ణోదకము మూత్రస్రావమును ధారాళముగా నగుటకు సాయపడి బాధనుఁదీసివేయును.

**శయ్యాక్లేదము:**—[అప్రయత్నముగా మూత్రము పడిపోవుట] ఈవ్యాధి పిల్లలలో సామాన్యము. ఇది తిత్తియొక్క వెనుకభాగమునందలి బలహీనతవలనఁ గలుగును. ప్రమాదములేదు. రాత్రులయందు ద్రావములను మానుటకు జాగ్రత పడవలెను. అప్పుడదియే కుదురును. ఇదియే పెద్దలయం దగుపడినపుడంత తేలికగాఁ గుదురదు. ఆకుపసరుకాంతి తిత్తిపైఁ దగిలిన బలహీనతను బోగొట్టి యిష్టము గలిగినపుడు పెంపును గలిగించును. అప్పుడు శయ్యాక్లేదము తగ్గిపోవును.

అతిమూత్రములందు రోగి సాధారణముగా క్రమమైన జీర్ణశక్తిలేక బాధపడును. దేహమునందలి నెత్తురుకన్న క్రొవ్వెక్కువగా నుండును. దినమునకు రెండు మోతాదులు చొప్పున నారింజవర్ణోదక

మొసంగిన క్రొవ్వుయొక్క యుత్పత్తిని వృద్ధిని దగ్గించి దేహమునందలి రక్తమును వృద్ధిఁజేయును. ఈ వ్యాధులందు వ్యాధియొక్క బలమువలన తఱచుగా గలిగెడు మలబద్ధకముపోయి దేహమునుండి పడిపోవు తెల్లని మూత్రమును [సుద్దకట్టును] ఆపివేయును. దేహమునందలి క్రొవ్వునాపుటకును, రక్తము వృద్ధిఁజేయుటకును 2 మాసముల చికిత్స యవసరము. చికిత్స పట్టుదలతో జరుపందగును.

## నేత్రము కర్ణము మొ. వాని వ్యాధులు

కన్నులమంట:— జీర్ణాశయవ్యాధులవల్లను, శైత్యనగ్నతవలనను బహిరాఘాతవలనను నివి గలుగును. జీర్ణాశయమే కారణమైనపుడు తేలికయైన చలువపదార్థముల భుజించుట ప్రయోజనకారి. తీక్ష్ణపదార్థములు వర్జనీయములు. పైకి నీలివర్ణసులోచనములు మంటను కుదుర్చును. ముఖమున కంతయు నీలివర్ణకాంతి గుణతరము. అది అడుసురెప్పలను గుదుర్చుటకు గుణకరమైనదని నాయభిప్రాయము. అది నా యనుభవమువలన నేర్పడినది. నే నే యీ వ్యాధివలన మూడువత్సరములు బాధపడితిని. డాక్టరు కాలిగారి కనురెప్పలలోని పొరలుగోయు వైద్యము వలన సయితము నాకు కుదురలేదు.



అప్పు డేమాత్రము మెఱుపు కలియని నీలివర్ణసులోచనములను దినమునకు 2, 3 గంటలకాలము చొప్పున వాడ నారంభించితిని. అప్పుడు వెలుతురును కన్నులమీదను రెప్పలమీదను పడునట్లు జాగ్రత్తపడువాడను. రెండుమాసములలో పూర్తిగా కనురెప్పలలోని బరువు తగ్గిపోయినది. ఈ వ్యాధిపీడితులు ప్రాతఃకాలపు నడకవలన జీర్ణాశయమునుఁ గ్రమపఱచుకొనుట యవసరము.

వానికి నీలివర్ణ సులోచనముల వాడ సలహానిచ్చితిని. అతఁడన్నివిధములవైరూప్యౌషధములను వాడి నిష్ఫలుఁడయ్యెను. ఇట్టి నీలికాంతి కండ్లకలకలను, నెత్తురుగ్రుడ్లను [యెర్రనిగ్రుడ్లు] ఆశకురుపులను కుదుర్చునది.

చెవిలో పోటు:— ఇది చెవిలోనుండెడి చెమరకాయలవలన గలుగవచ్చును. అందువలన మంటలు పెట్టును. లేదా శీతనగ్నతవలన మంటలు పెట్టవచ్చును. ఎట్టిమంటలైనను నీలివర్ణకాంతిచే గుదురును. చెమరకాయలను నీలివర్ణకాంతిచేఁ గుదుర్పవచ్చును. [పిచికారీ]. కాని చికిత్స నెమ్మదిగా జఱుగవలెను. లేనియెడల అకస్మాత్తుగా జరుగు మార్పులు కర్ణనాడులనుజంపి చెడుగలిగింపవచ్చును.

**చెవుడు:**—ఇది సాధారణముగా చెవిలో నస్వాభావిక ధ్వనితోఁ గూడియుండును. ఇదిసాధారణముగా శిరస్సునందలి యుష్ణాధిక్యతవలనఁ గలుగును. ఇది జీర్ణాశయము తేలిచియుంచి పాదములు వెచ్చగా నుండినఁ గుదురును. పాదములు చల్లగా నున్నపుడు పరుండబోవునపుడు ప్రతిదినమును 10 నిమిషములు వెచ్చనీటిలో నుంచవలెను. శిరస్సుపైఁ బ్రయోగించిన నీలికాంత శిరస్సులోని యుష్ణమునుఁ దగ్గించును. అప్పుడు కుదురునాశ వాడమును.

## చర్మవ్యాధులు

**కురుపులు :**—పాకినట్టిది యాకుపసరుకాంతిచే వెంటనే గుదురును. నాశిష్యుడొకడు నాకొక సమాచారమును దెలియబఱచెను. ఒక తహశ్శీలుదారొక కురుపుచే బాధపడుచుండెను. వైద్యయూప్యోషధ పద్ధతివలన నాలుగు దినములలోగాఁ దగినది ఆకుపసరు వర్ణకాంతిచే 3 నిమిషములలో నయమైనది. నాయనుభవములో నాకుపసరుకాంతి ప్రారంభములో కురుపులలోని చెడు పదార్థమును దీసివేయును. తరువాత చీము నెత్తురుగా మార్చి పైన నారోగ్యకరమయిన చర్మపు పొరను గలిగించును. ఈమధ్య నొక స్త్రీకి పిరుదునందు గలిగిన యొక



కురుపునకుఁ జికిత్సజేసితిని. అది మొదట ప్రమాదకరమయినదని దలంచితిని. కాని నీలివర్ణపు తడిపొత్తిచే నాకురుపు తగ్గి కొద్ది స్థలమాక్రమించెను. ఆకుంచితమువలన కురుపు పగిలి యర్థశేరు చెడు పదార్థ మందుండి బయలుపడెను. అదేపొత్తివలన నామె కొక వారములో స్వస్థత చేకూరెను.

ఒక మనిషియొక్క పిక్క యంతయు మంటపుట్టెను. సర్జ నది గోయించమని జెప్పెను. కాని యతనికంత బాధగానున్నను అదినచ్చలేదు. వానికన్నము గొంతులో వేసికొను తీరికలేనంత బాధకలిగెను. 1 వారము, దినమునకొక 2 గంటల కాలము నీలివర్ణకాంతి ప్రయోగించిన మాత్రముచే స్వస్థత చేకూరెను.

6543
38237

**తలమాద:**—ఈ వ్యాధి సాధారణముగా పిల్లలలో నగపడును. అది నీలివర్ణోదకముచే గడిగి నీలివర్ణకాంతి బ్రయోగించిన గుదురును.

**పుండ్లు:**—చికిత్స చాలకాల మవసర మయినను పుండ్లు నీలివర్ణకాంతిచే గుదురును.

చర్మమునందలి గజ్జి మొదలగునవి నీలివర్ణోదకముచేఁ గడిగి నీలికాంతిని బ్రయోగించిన కుదురును.

రోగి నీలవర్ణకాంతియందు దినమునకు 2 గంటలు కూర్చుండవలయును.

## ఇతరవ్యాధులు

**ముక్కు చెదురుట:**—నెత్తురు కారునపుడు నీలివర్ణోదక మాపివేయును. లోనికి పీల్చవలయును. రక్తపు పడినవలననే గలిగినయెడల నట్లే నయమగును. లేక యిది యలవాటుగా నున్నయెడల పరుండబోవుముందర ప్రతి దిన మొక మోతాదు పుచ్చుకొనుచుండినయెడల నొక వారములో శాశ్వత మయిన స్వస్థత యేర్పడును.

**గుండెఅదరుట:**—ఇది నీలివర్ణోదకము, లోనికిఁ దీసికొనుటచేఁ గుదురును.

**కత్తిపోట్లు, పుండ్లు, కాల్పులు:**—యివియన్నియు నీలివర్ణతడిపొత్తిచే కుదురును. ఏ ఉదకపు పొత్తి అయినను బ్రయోజనకారియే కాని నీలివర్ణోదకపు పొత్తిచే మంటలు వెంటనే తగ్గి దేహమునందలి యుష్ణమును బహు స్వల్పకాలములో తగ్గించును.

**పురుగులకుట్టుట:**—నీలివర్ణోదకము మందు. అది యుష్ణమును తగ్గించి వెంటనే యుపశాంతి నిచ్చును. మంటపుట్టినప్పుడా భాగముపై నీలివర్ణకాంతినిఁ బ్రయోగించిన తదాధిక్యతను బోగొట్టును.



## ౮ స్త్రీ వ్యాధులు

**రజోనిరోధము:**—దీని కనేక కారణములు. శైత్యముచే నివి యాగవచ్చును. అది సకాలములో గలుగు నకస్మాత్సంభవములవలన గలుగును. ఒక్కొక్కప్పుడిది దేహతత్వమునుబట్టి కలిగిన వ్యాధిగా నుండవచ్చును.

చికిత్స బహు సులభము. ప్రతిదినమునకు ప్రాతఃకాలమునం దొక మోతాదుచొప్పున నిచ్చిన నారింజవర్ణోదకమీ వ్యాధిని గుదుర్చును.

**ముట్టుకుట్టునొప్పి:**—ఇది లోనికి తీసుకొనిన నీలివర్ణోదకముచేఁ గుదురును. వ్యాధియొక్క నిలకడను బట్టి మోతాదు లేర్పఱింపవలయు. రజోప్రవాహ మధికమగు నెడల నామార్గము క్రిందుగా నీలివర్ణోదకపు తడిపొత్తినుంచిన యాశ్చర్యకరమయిన ఫలితము గలుగును. ఒకానొకవ్యాధి తీవ్రముగాఁ గలిగెను. ఆమె యిరువదినాలుగు గంటలలో 10 శేరుల రక్తమునుఁ గోలుబోయెను. ఆమెరహస్యప్రదేశము నందుండి తిన్నని ప్రవాహమేర్పడెను. పదినిమిషములకొక మోతాదు చొప్పున లోనికినిచ్చి నీలివర్ణోదకపుదే తడిపొత్తి నందుంచిరి. ఆ పొత్తిపై తడిగానుండుటకయి కొద్దికొద్దిగా నీలివర్ణోదకముచే

దడుపుచుండిరి. 10 నిమిషములలో ప్రవాహమాగి బిందువులు బిందువులుగా నగుపడెను, ఇదియును నొక అరగంటలో నాగినది. మార్గముక్రిందుగా నీ నీలివర్ణకాంతిని ప్రయోగించుటచే నింతకన్న తక్కువ ప్రమాదకరమయిన వ్యాధు లనేకములు కుదిరినవి తడిపొత్తి నుపయోగింప వీలులేని శీతగాలిలో నీ నీలికాంతి ప్రయోగింపబడినది.

## ౯ పక్షవాతము, వెఱ్ఱి.

పక్షవాతము:—మనస్సునకు దేహమంతటిపైనను నధికారము గలదు. అట్లు అధికారము కలుగుటకు మనస్సును దేహమునందలి యితరనాడులను కలుపుటకు గొలుసువలె నరములున్నవి. పక్షవాతమును నాడుల సంబంధమైన వ్యాధియే యైయున్నది. అది మేధస్సులోనున్న వైద్యుతనాడి, శీతోష్ణతనాడులకు బాధ గలిగించును. డాక్టరు బాబిట్ చెప్పినట్లు పక్షవాతము మేధస్సునందలి చలననాడులలో నారంభించును. కాని వెన్నువెంటనున్న మజ్జానాడిలోను యితరనాడులలోనున్నూ యారంభించును. తరువాత నతడిట్లు జెప్పును. మేధస్సునందలి చలన ప్రదేశమునందు కుడిభాగమున రక్తమునకు వత్తిడి; పీడన గలిగిన యెడమభాగమందు పక్షవాతముగలుఁగును.



ఇట్లే సంపూర్ణ కుడి [యెడమ] పక్షవాతము గలుఁగును. ఇది సాధారణముగా రెండుకాళ్ళను, కటిప్రదేశమును బాధించును. అది వెన్నుపామునకు యీవల నావల వత్తిడి తగులుటచే గలుఁగును. వ్యాధి చికిత్సను విచారింతము. వైద్యుత యంత్రమందలి మెరుపు కొన్నిరకముల పక్షవాతములు గుదిర్చినది. కాని నరముల జేరునప్పటికి యెక్కువ సున్నితమయిన సూర్యకాంతి, అందును పచ్చని కిరణముగాని, లేక శక్తివంతమైన కాంతశక్తిగాని, లేక నెత్తికి వెనుకభాగమందును, మెడయందును పసపు లేక లేపసపు అద్దపుసూర్యకాంతి పక్షవాతమును, వెన్నుపై ప్రయోగించిన సంపూర్ణ పక్షవాతమును గుదుర్చును. తిరుగుడు వాతమునకు నిజమయిన కాంతము (Magnet)ను క్రిందికిని నిలకడ వాతమునకు పైకి విసరుటచేతను నయమగును.

వెఱ్ఱి:—మతిభ్రమ, భ్రాంతి, విచారము సర్వదా తన ఆరోగ్యమును గూర్చిన చింత, ముదిమి, మూర్ఛతో గలసిన పిచ్చ, అపస్మారము, మూర్ఛ, అతికామేచ్ఛ మొదలగునవి వెఱ్ఱి తరగతులలోనివి. ప్రతివారికి యేదో పిచ్చ యుండనే యున్నది. దాని నాపుటకు మనస్సును దేహమును నారోగ్య

వంతము గావలయును. వెఱ్ఱి సాధారణముగా వ్యాధివల్లను, దేహమునం దొక్క చోటనే గలిగిన వికాసమువల్లను, గలుగును. ధనము సంపత్తు కొంది మందిచేతజిక్కి పేదతనము గలుగుటయు నందువలన మనస్సు నీతి లోపించుటయు పిచ్చికిని, ఆత్మహత్య కును కారణములు.

పూర్వు లనేకు లనేకవిధ చికిత్సల వివరించినను, నీలి వర్ణము ప్రయోగింపదగినది. అది యుద్రేకించి నాడిసమూహమునకు మేలు కలిగించును. ఆ మేలు యింతని చెప్పరాదు.

---

## ఎరుపు (RED)

ఈ రంగు అధికముగా గలవారు చలాకిగాను సన్న గనునుందురు. ఇదే తేజశ్చక్రముగలవారు దయార్ద్రహృదయులు, ప్రేమస్వరూపులు, కాముకులునై యుందురు. (సత్వ రజ స్తమోగుణములచే) ఈ రంగు అధికముగాగలవారికి నీలివర్ణముచే గుణము కల్గును. ఈ రంగు లోపించినవారు వర్తులముగా కండలుపట్టి యుందురు. బద్ధకము మొదలగు లక్షణములుండును. నేత్రములు మూత్రపురీషములు వ్రేలిగోళ్ళు తెల్లగానుండును.



ఈ రంగువలన గుదురువ్యాధులు:— వాతసంబంధమైన తరుణవ్యాధులు, వాతజ్వరములు, వాతసంబంధమగు మలబద్ధము, సంధి, మందాగ్ని, మూలవ్యాధి, రక్తక్షీణత, పక్షవాతము, చేతులుకాళ్ళు చల్లబడుట, వాతపునొప్పులు, శిరశ్శైత్యము, రొంప, తడిదగ్గు, క్షయ (కొలదిగావాడిన) చచ్చుపడుట, మొదలగువ్యాధులు నివారణమగును. వాతజ్వరములలో మాత్రము పచ్చగాను తుమ్మ ఊటవలెను వచ్చుచుండినను, ఎఱుపే వాడవలసియుండును. ఆ రోగులకు ఆకలిలేమియు, మలబద్ధమును తఱచు గాన్పించుచుండును. అతిమూత్రముకూడ దీనిచే గుదురును.

రక్తముక్షీణించి పాలిపోయిన రోగులు, పాండురోగులు, హృద్రోగము, నంజురోగులు యీ రంగుచే స్వస్థులయ్యెదరు. తెల్లనికండ్లకలక దీనిచే గుదురును.

## నారింజవర్ణము (ORANGE)

(తేనెరంగు)

ఈ రంగు అధికముగాగలవారు సామాన్యముగా లావుగానుండి చలాకిగానుందురు. ఇదే తేజశ్చక్రము

గలవారు ఆరోగ్యవంతులు, సమబుద్ధిగలవారు, వివేకము, ఆత్మచింతగలవారై యుందురు. ఈ రంగు అధికముగాగలవారికి నీలిపుందువర్ణముచే వ్యాధులు గుదురును. ఈ రంగు లోపించినవారు లావుగానుండి, బద్ధకము మనస్తబ్ధతయు గలిగియుందురు.

దీనివలన వాతసంబంధమైన కాలికవ్యాధులు గుదురును. కాలికవాతము, క్షయ, వాతపునొప్పులు, మూలశంక, చచ్చు, రక్తక్షీణత, పక్షవాతము, శిరశ్శైత్యము, రొంప మొదలగు ఎఱుపు వర్ణముచే గుదురువ్యాధులన్నియు మోతాదు హెచ్చించి వాడిన గుదురును. మనస్తబ్ధత విరేచనబద్ధమువలన గలుగును. విరేచనబద్ధము చిరకాలాగతమైనదైనను దీనిచే గుదురును. ఆరోగ్యమును వృద్ధిచేయును. నంజు, శ్లేష్మవ్యాధులు గుదురును. దంతములనొప్పి గుదురును. అతిమూత్రము, మధుమూత్రము, మూత్రపిండవ్యాధులు,నడుమునొప్పియు గుదురును.

## పసుపు (YELLOW)

ఈ రంగు అధికముగాగల వారారోగ్యవంతులై యుందురు. ఇదే తేజశ్చక్రముగలవారు వివేకులు, విజ్ఞానవంతులు, అంతర్ముఖులునై యుందురు. ఈ



వర్ణాధిక్యత వ్యాధిలక్షణముగాదు. ఇది సమవర్ణము. ఎఱుపు, నీలము సమముగానుండిన పసుపువర్ణము గలుగును.

ఈరంగుచే గుదురువ్యాధులు:— మేహవ్యాధులు, మేహముచే గలుగు బద్ధకము, విరేచనబద్ధకము, అజీర్ణము మందాగ్ని మొదలగువ్యాధులు నారింజ వర్ణముచే గుదురు వ్యాధులన్నియు మోతాదు హెచ్చించివాడిన గుదురును. కుష్ఠురోగముల కిది పెట్టినదిపేరు. దేహమునందు దగినంత ఉష్ణముండియు జీర్ణాశయము క్రమముగ పని జేయకుండినచో నిది ఉద్దీపనము గలిగించి జీర్ణావయవములను పనికి బురిగొల్పును. నారింజ వర్ణముచే త్వరగా గుదురువ్యాధులు దీనిచే నెమ్మదిగా గుదురును.

## ఆకుపసపు (GREEN.)

ఈరంగు అధికముగా గలవారు కొలదిగా లావుగానుండి కొంచెము బద్ధకస్తులై యుందురు. ఇదే తేజశ్చక్రము గలవారు వృద్ధి, ఆశ, విజ్ఞానోదయము గలిగియుందురు. ఈరంగు అధికముగా గలవారికి నారింజవర్ణోదకముచే రోగములు గుదురును.

ఈరంగువలన గుదురువ్యాధులు:— సుఖ సంబంధమైన సవాయి, కొఱుకు, వడిశగడ్డలు, మశూచికము, చర్మవ్యాధులు, గజ్జి, తీట మొదలగునవి గుదురును. మరియు నీ వర్ణమువల్ల నివారణమగు వ్యాధులన్నియును యీ రంగువలన గుదురును. ఆకుపచ్చనికాంతితో కురుపులను, మశూచికమును గుదుర్పవచ్చును. ఈకాంతి నేత్రములకు చల్లదనము నిచ్చును. రాచకురుపు, శగగడ్డలు మొదలగు సర్వవిధములైన కురుపులును, కత్తిపోటు మొదలగువాని వలన గలిగినగాయములును, పుండ్లు మొదలగునవియు, కలరా, పిచ్చికుక్కకాటు, పిచ్చినక్కకాటు, తేలుకాటు, పాముకాటు మొదలగునవి గుదురును.

## నీలిమందువర్ణము (INDIGO)

ఈవర్ణముఅధికముగాగలవారు వర్తులముగానుమందమతులుగాను నుందురు. నులబద్ధముండును.

ఇదే తేజశ్చక్రిముగలవారు మానసికానందమునందభిలాషులైయుందురు. అనగా సంగీతము మొదలగువాని నభిలషించుచుందురు.



ఈవర్ణము అధికముగాగలవారికి ఎఱుపు వర్ణముచేగాని నారింజవర్ణముచేగాని వ్యాధి గుదురును.

ఈరంగుచే కుదురువ్యాధులు:— మేహదారుణము, నీలిరంగు సందర్భములో జెప్పినసర్వవ్యాధులునుగుదురును. మఱియు హృదయసంబంధమైనట్టియు జీర్ణాశయ సంబంధమైనట్టియు మేహవ్యాధులు గుదురును. ఆ రెండుకోశములకును తప్పక ఎఱుపుగావలయు. కాన (ఎఱుపు కలసిననీలము) నీలిమందు వర్ణము గుణకరమైనది.

శిశువులకును వృద్ధులకును నీలిరంగువాడిన శైత్యము జేయవచ్చును. అట్టితరి దీనిని (నీలిమందువర్ణము) వాడిన నెమ్మదిగాను, నిశ్చయముగానుగుణమిచ్చును.

## నీలము (BLUE)

నీలిరంగు అధికముగాగలవారు స్తబ్ధులుగా నుందురు. లావుగానుందురు. మలబద్ధము మొదలగునవియు నుండును. ఇదే తేజశ్చక్రముగలవారు సత్యసంధులై, నిశ్చలులై, మతిమంతులైయుందురు. ఈరంగు అధికముగాగలవారి కన్ను,లునోళ్లు,మూత్రపురీషములు తెల్లగాగాని నీలివర్ణముగాగాని యుండును. అట్టివారికి ఎఱుపువర్ణము గుణకరమైనది.

ఈరంగువలన కుదురు వ్యాధులు:—తరుణములగు మేహకారక వ్యాధులు, నేత్రములందలి మెఱుపు, పుసులు, ఎర్రకలకలు, కన్నులమంటలు, ఆశకురుపులు, నోటిపూత, పంటిపోటు, చెవిలోపోటు, పిచ్చి, గుండెలలోమంట, పసరు, పైత్యము, పచ్చకామిలా, ఆతతి, శుక్లనష్టము, కలరా, ప్లేగు, మశూచికము, పిచ్చికుక్క, నక్క మొదలగువానికాటు, తేలు,కందిరీగ మొదలగువానిపోటు, అకాల మనోవికాసము, అతిభోగేచ్ఛ, శుక్లముయొక్క పలుచదనము, రాచకురుపు, వడిశగడ్డలు, సవాయి, కొఱుకు మొదలగు వ్యాధులు.

తాజాకలం:—ఈ నీలవర్ణమునందు సూక్ష్మజీవులను (Bacilli) జంపు అత్యద్భుతమైన విద్యుచ్ఛక్తి (Electricity) కలదు. కాన అంటువ్యాధులన్నియు నీవర్ణముచే గుదురును. ఇది నీలిమందు వర్ణముకన్న త్వరగా గుణమిచ్చును.

## ఊదా (VIOLET)

ఈరంగు అధికముగా గలవారు సమస్థితిలో నుండి ఆరోగ్యవంతులుగా గాన్పింతురు. ఇదే తేజశ్చక్రము గలవారు, వినమ్రులును, అమాయకులును, ఆత్మ



సమర్పణబుద్ధి గలవారునై యుందురు. ఈరంగు అధికముగా గలవారు నారింజవర్ణము, పసుపువర్ణములచే స్వస్థత నందెదరు.

ఈరంగువలన గుదురు వ్యాధులు :–కాలికమేహము న్యుమోనియా, హృదయాభిష్యందము, దారుణాజీర్ణము, మందాగ్ని, పచ్చసెగ, శుక్లనష్టము, ఉష్ణముచే గలిగినట్టి జీర్ణాశయ వ్యాధులన్నియును, మలబద్ధము, ఆతతి, పైత్యము, పొడిదగ్గు, కోరింత దగ్గు, పిచ్చి మొదలగునవియు గుదురును. నీలిమందు వర్ణముచే గుదురువ్యాధులన్నియు మోతాదును హెచ్చించి వాడిన ఊదావలనను గుదురును. ఊదావలన కొంచెము త్వరగా గుణముకలుగును.

## ౧వ అధ్యాయము.

# దైహిక చికిత్స

రోగ నిదానములో నొక అపూర్వాంశము బయలు దేరినది. మానవదేహమున, లోపించిన వర్ణము నందు, ఆరోగికి మిక్కిలి యిష్టముగానుండును. ఇట్లుండుట వాతరోగికి ఎరుపువర్ణమును కారక (దారుణ) రోగికి నీలివర్ణమును జూడ ముచ్చటగానుండును. రంగుయొక్క జ్ఞానము పూర్తిగా యుత్పత్తిగాని శిశువులకును వర్ణజ్ఞానము విచ్ఛేదమైన ముదుసలులకును అన్నివర్ణములు లోపించియేయుండును గాన వీరి కన్నివర్ణములును అవసరమైయే యుండును. కాన వారికన్నివర్ణములును ముచ్చటగనేయుండును. అట్లగుట 8 రకముల సీసాలను ముందరనుంచి ఎవరి యిష్టమువచ్చిన సీసా వారు వినియోగించుకొన వచ్చును. కాని మోతాదు నిర్ణయము మాత్రము కొలఁదిపాటి అనుభవముమీదఁగాని దేలదు.

రంగుసీసాలను,అద్దములను వినియోగించుట మనము చదివియుంటిమి. అట్లే తెల్లని సీసాలకు రంగుఅద్దములు అడ్డముంచి ఎండలో పెట్టినచో, రంగుసీసాలనేకములు కొనలేనివారికి సులభమగును. రంగు



కాంతిలోనుంచిన పాలు, ఆహార పదార్థములును తినుటవలనను రోగములు కుదురును. రంగుకాంతిలో నారవేసిన వస్త్రధారణ సయితము రోగ నివారకమగును.

జ్వాలప్రసాదులు నీలికాంతిని అధికముగా ప్రశంసించి యుండినను ఎరుపు సయితము అధికతమ గుణకారి యనుట గ్రహింపఁదగినది. అనేకములగు, సంధించి, కాళ్ళుచేతుఁలు చలువలు గ్రమ్మిన విషయములలో ఎరుపు బహు త్వరగాను, నిశ్చయముగాను గుణమిచ్చుచుండెను. వ్యాధులు దేహమునందు జితించిపోయియున్న స్థితిలో రంగుసీసాలోని నీరు దినమునకు 3 తూరులకంటె నీయరాదు. మోతాదు 1 ఔన్సు చాలును. అప్పుడైనను నీలిసీసా వాడుటలో శైత్యముజేసినను ఎరుపువాడుటలో వేడిచేసినను, 1,2 పూటలు చికిత్స నాపవలసియుండును. అదేపనిగా నీరు త్రాగుచుండుటయు కొంతకాలము త్రాగి కొంతకాలము మానుటయు చికిత్సను నిష్ఫలము జేయును. సన్నని వారికి నీలము, ఊదారంగులును, లావుపాటివారికి ఎరుపు, నారింజ వర్ణమును సాధారణముగా నవసరముండును.

పిచ్చికి నీలివర్ణము నిర్ణయింపబడినను, ఎరుపు (వేడి)

తక్కువై మలబద్ధకమును దానివలన మానసిక, స్తబ్ధత్వమును, కలిగిన ఒక విషయములో నారింజ (తేనె) రంగు సీసా వాడుటచే మలబద్ధకమును దాని వలన ఏకాకిగానుండు వాంఛగల రోగము నివారణ మైనవి. అజీర్ణముండినను, మలబద్ధక ముండినను కారకరోగులై సన్నగా నున్నవారియందు ఊదా వర్ణము గుణకరముగా నుండుచుండెను.—ఇక పథ్యము గురించి:—కేవల ఫలాహారులై చికిత్సనందు వారికి నిశ్చయముగను, త్వరితముగను గుణమిచ్చును. శాకాహారులై కొలఁదిపాటి ఉప్పుజేర్చి; మసాలాలు, అనగా నీరుల్లి, వెల్లుల్లి, మెంతులు, ఇంగువ మొదలగునవి: నీచుపదార్థములు (మాంసము, చేపలు మొదలగునవి;)ను మాని వాడినచో మధ్యముగ గుణమిచ్చును. ఆవనూనె, అతికారము, నీచు, మసాలాలు మాని కొలదిపాటి కారముతో శాకాహారమును సేవించువారికి ఆలస్యముగ చికిత్స గుణమిచ్చును. అట్లుగాక శాకాహారులు గానివారికి నిశ్చయముగను మిశ్రాహారులగువారికి మధ్యమముగను యీ చికిత్స అనుపయోగ మగుచుండును. కాన చికిత్సవలని సత్ఫలితము నందఁగోరువారు కేవల ఫలాహారులో శాకాహారులో అగుట మంచిది.



మానవదేహమునకు మిక్కిలి అవసరమైన వానిలో గాలి, తరువాత రంగు అర్థాత్ వెలుతురు మిక్కిలి ప్రధానమైనది. వెలుగులేక జీవములు నశించుచున్నవి. రంగులయొక్క నడక (Vibrations) యందలి విచిత్రమగు స్వభావమువలననే వెలుతురు కలుగుచున్నది. రంగులటు నిటు తిరుగుచుండుటయే వెలుతురు. వానియొక్క నడక తరచుగా జరుగుచుండునేని మిక్కిలి వెలుతురును వేడిమియు గలుగుచుండును. అనగా వేడిదేశములందు వర్ణముల నడకయు జాస్తిగా నుండును. అందువలననే చిత్రవిచిత్రములగు పుష్ప ఫలశోభితంబులగు తరులతగుల్మాదులు రకరకముల విహంగ కులంబులును విచిత్రవిచిత్ర వన్నెమెకములు నందుండును. వర్ణవిహీనమైనచో తరు, పక్షి, మృగముగాని చివరకు ప్రపంచముగాని అసాధ్యము. వర్ణము జూచినంతనే మానవుఁడారోగ్యవంతుఁడో పడుచువాడో, చలాకి అయినవాడో, అందగాడో, విరూపియో యింకొకటియో గ్రహింపఁగలరు. కాన మానవుని దేహమునందేదో వర్ణము లోపించిననే విరూపమో వృద్ధాప్యమో, అనారోగ్యతయో కలుగుచున్నది. కాన మానవునకు వర్ణము(వెలుతురు) జీవనావశ్యక

మగుచున్నది. కాన సర్వపదార్థముల యొక్కయు యుత్పత్తి స్థితిలయములకురంగు (వెలుతురు)మిక్కిలి ఆవశ్యకము. అట్టి వర్ణమును వినియోగించు కొనుటయే రంగుల వైద్యశాస్త్రము. రంగువలన, రూపము, ధ్వని వాసన గలుగుచున్నవనియు సద్వస్తువుల గాంచుటయును మంచిధ్వనుల వినుటయు, సువాసన నాఘ్రాణించుటయు వ్యాధి నివారకమగు ననియు గ్రహింపఁ దగిన విషయములు, కాననే యేదయిన వ్యాధి చిరకాలాగత మగుచుండునేని మన పూర్వులు సత్పురుష సాంగత్యమును, తీర్థ క్షేత్రసేవయు, నారాయణుని గానమును, తరుచు విధించు చుండెడివారు. ఇప్పుడు తీర్థసేవయనినను, నారాయణ గానమనినను, సత్పురుష సాంగత్యమును, వనవిహారమును. వ్యాధినివారకములే నని నమ్మువారు బహు అరుదుగా నుందురు. నీలివన్నె సముద్రములు, సాయంసంధ్య, పచ్చికబయళ్ళు, వెన్నెల రాత్రులు, క్షేత్రపరిసర తీర్థములు యివన్నియు ప్రకృతి పురుషుని వర్ణశిల్పములే గదా! ఇవన్నియు వ్యాధినివారకములే. బహుదూరము నడచివచ్చిన బాటసారి కింపునింపునది నదీసమాగత మలయ పవనములేగాదు. మరి యందలి నీలి



వర్ణకాంతి. అట్లే మండు వేసఁగి యందలి క్షేత్రములకన్న మార్గశీర్షమునందలి క్షేత్రములు నయనానందకరములుగదా! ప్రాతఃకాలారుణార్క కాంతులే ప్రకృతి నుద్దీపనజేయునవి. కాన సర్వ పక్షి, జంతు సంతానంబులును నిద్రమేల్కాంచి స్వకార్యోన్ముఖము లగుచున్నవి. ఇట్లే ప్రకృతియందలి వర్ణములను తరుచుమార్చుచుండుటచే రంగుజ్ఞానము వృద్ధిబొంది వెలుఁగులోని వర్ణములను దేహము తన కనురూప్యముగా గ్రహించి, వ్యాధి మోక్షము నందును. ఒక్కొక్క ప్రదేశమున నొక్కొక్క వర్ణ వ్యవస్థయుండును. అందువలననే స్థలము తఱుచు మార్చుచుండుట వలనను వ్యాధి నివారకమగు చుండును.

రంగుసీసాలలో తయారయిన నీరు, నూనె, పంచదార మొదలగువాని స్వచ్ఛమగు తెల్ల సీసాలలో నుంచుకొనవచ్చును. రంగునీటిని (వర్ణాపాదితోదకము) 3 దినముల తరువాత మార్చుచుండవలెను. మబ్బుగానున్న దినములలో 7 దినములవరకు సయితము గుణమిచ్చుచునే యున్నవి.

సంపూర్ణమైన వర్ణచికిత్స(Chromopathy) హిందూ దేశమున సాధ్యముగాదు. సాధ్యమయినంత వరకే యిందు పేర్కొనబడినది.

అద్దముద్వారా కేంద్రీకరించిన సూర్యకాంతి నీటి ప్రవాహము నుండి ప్రసరింపఁజేసి రంగు అద్దము అడ్డము పెట్టినచో బహునిశితమగు రంగుకాంతి కాల్చుస్వభావము లేక వెలువడును. అది కురుపులు మొదలగు వానిపై బ్రసరింపఁజేసిన త్వరలో సత్ఫలితముల నిచ్చును. అజీర్ణమునకు వాడునారింజ వర్ణోదకము పరగడుపున భోజనమైన ఝాము తరువాత వాడుట మంచిదని చదివియుంటిని.

65439
38237

---

# మానసిక చికిత్స

గులాబి పుష్పమునందలి వర్ణమువాసన యెట్లువినా భావసంబంధముతో నున్నవో, అట్లే మానవుని దైహిక, మానసికావస్థలును మానవుని దేహమునందొక వర్ణము లోపించిన మనస్సునందును అదే వర్ణము లోపించును. పిచ్చివానికి దైహికముగా చికిత్స నొసంగిన మానసికవికాసము గలుగుచున్నట్లే, యోగికి మానసిక, ఆధ్యాత్మిక పరిశ్రమ వలన దైహికశక్తులును వికసించుచున్నవి. కాన ఏదోఒక రోగమున్నవారు మానసికముగా ఒక వర్ణము (రంగు) ను జపించుట వలనను దైహిక



రోగము బహిర్గతమగును. ఇట్లే ఒకని ప్రవర్తన బాగుపడునేని వాని దైహికశక్తులును బాగుపడును. అనగా బలము వృద్ధినందకున్నను, ఆరోగ్యము వృద్ధినందును.

మానవుని చుట్టును మానవ దేహమునుండి వెలువడు నొకవర్ణము సదా చక్రాకారముగా వ్యాపించి యుండుననియు, అది మన కంటి కగపడకున్నను యోగు లద్దానిఁ గుర్తింపఁగలరనియు, మానసికముగాను, దైహికముగాను, నేవర్ణము దేహమునందు రాజ్యము జేయుచుండునో ఆవర్ణమే బహిర్గతమగుచుండుననియు మానసికశాస్త్రము. ఆ తేజశ్చక్రము యోగులయందు బహు దూరము వ్యాపించి బహు దూరమునందున్న వారిని సయితము సత్పురుషులనుగా జేయుచున్నదనియు, కావుననే అరణ్యమృగములు సయితము విరోధములు మాని కలసిమెలసి యుండుననియు గ్రహింపఁదగినది. ఆ తేజశ్చక్రము వివిధవర్ణములుగలదై మానవుని వివిధావస్థల కనుగుణ్యముగా నుండును. ఆ యా వర్ణముల తేజశ్చక్రముగలవారి ప్రవర్తన లెట్లుండునో రంగులను ముద్రించినచోట జూచెదరు. ఇవిగాక నలుపుతోకలసినవియు యీ సప్తవర్ణములలో నను

లోమ విలోమముగా నేర్పడువర్ణములయు తేజశ్చక్రములు గలవారు, వివిధప్రవర్తనలు గలవారై యుందురు. సప్తవర్ణములును యోగ్యమైన ప్రవర్తనకు చిహ్నములు. ఇవిగాక నలుపుతో కలసినవి దుష్ప్రవర్తనకు చిహ్నములు. ఇట్లే ఎఱుపు వర్ణము శౌర్యమునకు గుర్తుఅయినచో నలుపుకలసిన యెరుపువర్ణము క్రౌర్యమునకుగుర్తు. ఇట్లే ఆకు పసుపు స్వాతంత్ర్యమునకు చిహ్నమగుచో నలుపు గలసిన ఆకుపసపువర్ణము పేరాశకును, దురహంకారమునకును చిహ్నమగును.

కాన నట్టియోగ్యమైన ప్రవర్తనంగోరువారు ఆయా వర్ణములు పై వ్రాసినవానిలో నేప్రవర్తనయందు కోరికయున్నదో ఆవర్ణమును జపించుటవలన ఆప్రవర్తన యలవడును. ఈఏడు వర్ణములలో మిక్కిలి ముచ్చటగానున్న వర్ణమును జపించిన యోగ్యమైన ప్రవర్తనయును సదారోగ్యమును గలుగగలదు.

---

65439
38237

# రంగుజపము.

౧ ఒక గుండ్రని రంగుచక్రమును ఏరుకొని ఏర్పఱచుకొనవలయును.

౨ ప్రతిదినము ఒకే నియమితకాలమున ఆరంగు చక్రమున్న గదిలోనికి ఏకాంతముగాబోయి కూర్చుండుము.

3 కూర్చుండి మానసికమగు సందడి యంతయు నాగునట్లు వాయువును పూరించి వదలుము. విశ్రాంతిగా కూర్చుండుము.

౪ తరువాత ఆరంగుచక్రము వంక ౧, ౨ నిమిషములు చూడుము.

౫ తరువాత ఆయారంగుచక్రముపై ముద్రించి యున్నట్లు జపింపుము. మెల్లగా జపించుము. అర్థముచేసికొనుము. ఊరకే అనుకొనుటగాక భావనజేయుము. మనసా నమ్ముము.

౬ తరువాత కన్నులుమూసియు ఆవర్ణము నీచుట్టు పట్ల తగులుచున్నదని భావింపుము. ఆవర్ణము నందున్న శక్తి (ప్రేమ) మొదలగునవి నిన్ను తాకుచున్నట్లు భావింపుము.


ఇట్లు ప్రతిదినమును జేయుచుండినచో నీదైహిక మానసిక ఆత్మీయ శక్తులు వృద్ధియగును.

---

# నేను ప్రేమస్వరూపిని.

68439 / 38237

భావోద్రేకము వలననే జీవితములో చలనశక్తి గలుగుచున్నది.



భావోద్రేకము వలన బలము, సంస్త్వము, వీర్యము, తీవ్రతయు కలుగుచున్నవి.

నేను ప్రేమస్వరూపిని.
ప్రేమవలననే యీ సృష్టితంత్రము పరిపూర్తి
నొందుచున్నది.

ప్రేమయే జీవనము.

ఆద్యంతరహితమగు నీసృష్టిక్రమము నావలననే
నడచుచున్నది. నాయందు జీవమున్నది.

END OF
TITLE